# మన క్రాంతి

KR TV

ఇది వాస్తవ పత్రిక...

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 01 | సంచిక 194 | సోమవారం 16 జూన్ 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 | వెల: 3 రూ/-







## ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థలకు ఎన్నికల షెడ్యూల్



పాలేరు నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన ముఖ్య నాయకులతో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీ, కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాల నుంచి నేతలు హాజరయ్యారు. ఒక్కో మండలానికి ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించిన మంత్రి, స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కీలక సూచనలు చేశారు. ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది.

## ఆపరేషన్ కగార్ దాడిని ఖండిస్తూ జూన్ 20న బంద్‌కు మావోయిస్టుల పిలుపు



తెలుగు రాష్ట్రాల్లో ఈనెల 20న బంద్‌కు మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది. ఇటీవల జరిగిన ఆపరేషన్ కగార్ దాడిని ఖండిస్తూ ఈ బంద్‌ను ప్రకటించినట్లు మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ పేరుతో ఒక ప్రకటన విడుదలైంది. ప్రకటనలో ప్రకారం, జూన్ 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకూ జరిగిన ఆపరేషన్ కగార్ పేరుతో నేషనల్ పార్క్ పరిధిలో చేపట్టిన దాడుల్లో రాష్ట్ర స్థాయి కీలక నాయకులైన కామ్రేడ్ టీఎల్ఎన్ఎస్ చలం అలియాస్ ఆనంద్, కామ్రేడ్ మైలారపు అడెల్ అలియాస్ భాస్కర్ సహా 7 మంది మావోయిస్టులను పోలీసులు హత్య చేశారని మావోయిస్టులు ఆరోపించారు.

## ఇది నాపై చేసిన దాడి మాత్రమే కాదు..

### ఫోన్ ట్యాపింగ్‌పై ఎంపీ ధర్మపురి అరవింద్ ఆసక్తికర ట్వీట్



బీఆర్ఎస్ హాయంలో బీజేపీ నేతలు ధర్మపురి అరవింద్‌తో సహా దాదాపు 200 మంది ఫోన్ నెంబర్లు ట్యాప్ చేసినట్లు ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఈ వార్తలపై బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆదివారం ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ రోజు ఉదయం నిద్రలేచిన వెంటనే నన్ను తీవ్రంగా కలవరపెట్టే కొన్ని భయానక విషయాలు బయటపడ్డాయని తెలిపారు. ఈ అక్రమ ఫోన్ ట్యాపింగ్ ఘటనపై కేంద్ర దర్యాప్తు సంస్థల ద్వారా వెంటనే పూర్తి స్థాయిలో విచారణ జరపాలని డిమాండ్ చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ని కోరారు.

## నేడు తెలంగాణ కేబినెట్ సమావేశం..

### స్థానిక ఎన్నికల షెడ్యూల్‌పై చర్చ..!



తెలంగాణ కేబినెట్ సమావేశం నేడు నిర్వహించనున్నట్లు సమాచారం. మధ్యాహ్నం 3:00 గంటల ప్రాంతంలో సచివాలయంలో కేబినెట్ భేటీ కానున్నట్లు తెలిసింది. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై ఈ సమావేశంలో ముఖ్యంగా చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే మంత్రి సీతక్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలపై కేబినెట్‌లో నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే నేడు జరిగే మంత్రివర్గ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌పై కీలక నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉందని తెలుస్తోంది.



## తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో ఎడ్‌టెక్ విప్లవం

### 6 ప్రముఖ సంస్థలతో MOUలు

- సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో విద్యాశాఖ కీలక ఒప్పందాలు
- ఎడ్యుకేషన్ టెక్నాలజీతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత శిక్షణ
- 540 స్కూళ్ల నుంచి 5,000కి పైగా పాఠశాలల వరకు ఎడ్‌టెక్ సేవల విస్తరణ
- స్కూల్‌కి దూరంగా ఉన్న 16,000 పిల్లలకు మళ్లీ విద్యావకాశం
- తెలంగాణ విద్యా రంగంలో సాంకేతిక మార్పులకు నాంది
- ప్రభుత్వ పాఠశాలల భవిష్యత్ కోసం ప్రభుత్వ-NGO భాగస్వామ్యం

02

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ప్రముఖ NGO సంస్థలతో రాష్ట్ర విద్యాశాఖ MOU కుదుర్చుకుంది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధన సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో MOU కుదుర్చుకుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన ఆరు ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన ఎడ్ టెక్ సదుపాయాలను అందించనున్నది తెలంగాణ ప్రభుత్వం. ఇందుకు నందన్ నీలేకణి నేతృత్వంలోని ఎక్‌స్టెప్ ఫౌండేషన్, డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్, అలక్ పాండే అధ్వర్యంలోని ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, షోయబ్‌దార్ నిర్వహిస్తున్న పైజామ్ ఫౌండేషన్, సఫీనా హుస్సేన్ అధ్వర్యంలోని ఎడ్యుకేట్ గర్ల్స్ లాంటి పేరొందిన సంస్థలతో ఈరోజు MOU కుదుర్చుకుంది.

దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో పేరొందిన సంస్థల భాగస్వామ్యంతో రాష్ట్ర విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలో విద్యా నాణ్యత ప్రమాణాలను మెరుగుపరచాలన్న ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకుంది. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, పథకాలకు ఆకర్షితులై రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు వస్తున్నాయి వివిధ సంస్థలు. నందన్ నీలేకణి నేతృత్వంలోని ఎక్‌స్టెప్ ఫౌండేషన్ కృత్రిమ మేధ ఆధారిత ప్లాట్ ఫామ్‌తో 540 పాఠశాలలలో పని చేస్తుంది. ఇకపై 33 జిల్లాల పరిధిలో 5,000కి పైగా ప్రాథమిక పాఠశాలలకు విస్తరించనుంది. మూడో తరగతి నుంచి 5వ తరగతి వరకు తెలుగు, ఇంగ్లిష్ భాషలతో పాటు మ్యాథ్స్ బేసిక్స్ ను ఈ సంస్థ అందిస్తుంది.

ఫిజిక్స్ వాలా ఇంటర్ విద్యార్థులను నీట్, జేఈఈ, క్లాట్ పరీక్షలకు సన్నద్ధులను చేస్తుంది. పాఠశాల స్థాయి నుంచే పోటీ పరీక్షల దృక్కోణంలో విద్యార్థులకు ఉచిత శిక్షణ అందిస్తుంది.

## జాతీయ లోక్ అదాలత్‌లో లక్ష 93వేల కేసుల పరిష్కారం



జాతీయ లోక్ అదాలత్ లో రాష్ట్ర వ్యాప్తంగా నమోదైన కేసులలో లక్షా 93వేల పై చిలుకు కేసులు పరిష్కారమైనట్లు డీజీపీ జితేందర్ ఆదివారం ప్రకటనలో వెల్లడించారు. అందులో 6,294 కేసులు సైబర్ క్రైమ్ కి సబంధించినవిగా ఉన్నాయని వెల్లడించారు. దేశ వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం జరగ్గా అందులో బాగాంగా రాష్ట్ర వ్యాప్తంగా నమోదైన కేసులకు సబంధించి స్థానిక న్యాయస్థానాలలో , జిల్లా, రాష్ట్ర న్యాయస్థానలలో కేసులు పరిష్కారం అయినట్లు తెలిపారు.

## బీజేపీలో బీఆర్ఎస్ పార్టీ విలీనం..

### కేంద్ర మంత్రి సంచలన వ్యాఖ్యలు



బీజేపీ లో బీఆర్ఎస్ పార్టీ విలీనం అవుతుందంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలకు బలం చేకూర్చుతూ.. ఇటీవలే ఎమ్మెల్సీ కవిత లేఖ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ బీజేపీపై మాట్లాడకపోవడం బిడ్డకు కోపం తెప్పించింది. ఈ నేపథ్యంలోనే మరో సంవత్సర కాలంలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బీజేపీలో చేరడం ఖాయమని మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ జోస్యం చెప్పారు.


## నేడు ఏసీబీ విచారణకు కేటీఆర్



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు కు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) మరోసారి నోటీసులు జారీ చేసింది. ఫార్ములా ఈ రేసు కారు కేసులో ఆయనను జూన్ 16వ తేదీన ఉదయం 10 గంటలకు విచారణకు హాజరుకావాలని కోరారు. ఇదే కేసులో ఇది కేటీఆర్‌కు రెండోసారి నోటీసులు కావడం గమనార్హం. ఏసీబీ ఇప్పటికే మే 26వ తేదీన హాజరుకావాలని నోటీసులు ఇచ్చినప్పటికీ, కేటీఆర్ అప్పటికే విదేశీ పర్యటనలో ఉండటంతో విచారణకు హాజరు కాలేకపోయారు.


## నేటి మాట

మీ ప్రయత్నం లేకపోతే.. మీకు విజయం రాదు. కానీ, మీరు ప్రయత్నిస్తే.. ఓటమి రాదు.



\- అబ్దుల్ కలాం

## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు లేఖ



- గోదావరి బనకచర్ల ప్రాజెక్టుపై హరీష్ రావు అభ్యంతరం
- తెలంగాణ హక్కుల ఉల్లంఘన గోదావరి లింక్ ప్రాజెక్టు
- ఏపీ యూనిలేటరల్ చర్యలు అస్వీకారయోగ్యమని మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం
- గోదావరి వాటాలో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని హరీష్ రావు ఆందోళన
- అపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహించాలంటూ కేంద్రాన్ని డిమాండ్ చేసిన హరీష్ రావు

ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించిన గోదావరి బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ తెలంగాణ మాజీ మంత్రి హరీష్ రావు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి లేఖ రాశారు. ఈ ప్రాజెక్టు ద్వారా 200 టీఎంసీల గోదావరి నీటిని మూడు దశల్లో బనకచర్ల వరకు తరలించేందుకు కేంద్రానికి PFR సమర్పించడాన్ని హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. ఇది తెలంగాణ హక్కులను కాలరాయడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీష్ రావు ప్రకారం, ఈ ప్రాజెక్టును కేంద్రం ఇంకా ఆమోదించకముందే ఏపీ యూనిలేటరల్‌గా ముందుకు వెళ్లడం రాష్ట్ర పునర్విభజన చట్టాన్ని, నదీజలాల బోర్డు నిబంధనలను ఉల్లంఘించడం. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జూన్ 13న కేంద్ర జలశక్తి మంత్రికి లేఖ రాసి దీనిని వ్యతిరేకించినందుకు హరీష్ రావు ఆయనను అభినందించారు.

## తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో లీడర్ కార్యక్రమం..

- తెలంగాణ యువత, మహిళల కోసం 'లీడర్' రాజకీయ శిక్షణ కార్యక్రమం ప్రారంభం
- రాజకీయాల్లోకి యువత ప్రవేశానికి వేదికగా తెలంగాణ జాగృతి శిక్షణ తరగతులు
- ప్రజాసేవకు నాయకత్వ నైపుణ్యాలు అవసరం: లీడర్ కార్యక్రమంపై కవిత స్పష్టం
- మహిళా రిజర్వేషన్ నేపథ్యంలో 33% మహిళా నాయకుల అవసరం

02



తెలంగాణ యువత, మహిళలకు రాజకీయ శిక్షణ అందించేందుకు తెలంగాణ జాగృతి 'లీడర్' కార్యక్రమాన్ని ప్రారంభించింది. యువతను రాజకీయాల్లోకి రప్పించి, సమాజంలో మార్పు తీసుకురావడానికి అవసరమైన నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమ లక్ష్యం. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.

# తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో ఎడ్‌టెక్ విప్లవం: 6 ప్రముఖ సంస్థలతో MOUలు

మొదటి పేజీ తరువాయి

ఖాన్ అకాడమీ రాష్ట్రంలో 6వ తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలకు అనుగుణంగా వీడియో ఆధారిత STEM (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథ్స్) శిక్షణను అందజేస్తుంది. డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలో ప్రజ్వల ఫౌండేషన్ 6వ తరగతి నుంచి క్లాస్ 12 వరకు విద్యార్థులకు రాష్ట్రవ్యాప్తంగా బాల సురక్ష, రక్షణ కార్యక్రమాలు ప్రారంభిస్తుంది. పై జామ్ ఫౌండేషన్ ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు కోడింగ్ మరియు కంప్యూటేషనల్ థింకింగ్ పై శిక్షణను అందిస్తుంది. ఎడ్యుకేట్ గర్ల్స్ సంస్థ రాష్ట్రంలో పాఠశాలలకు దూరంగా ఉన్న 16 వేలకు పైగా పిల్లలను తిరిగి బడిలో చేర్పించటంతో పాటు, బాలికల అక్షరాస్యత, విద్యా అవకాశాలను మెరుగుపరుస్తుంది.

తెలంగాణ విద్యా విభాగం – ఎడ్‌టెక్ ఒప్పందాలు

1. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో రాష్ట్ర విద్యాశాఖ 6 ప్రముఖ NGO సంస్థలతో MOUలు కుదుర్చుకుంది.
2. లక్ష్యం: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా అత్యాధునిక సాంకేతిక బోధన సేవలు అందించటం.
3. భాగస్వాములు: ఎక్‌స్టెప్ ఫౌండేషన్, ప్రజ్వల ఫౌండేషన్, ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, పైజామ్ ఫౌండేషన్, ఎడ్యుకేట్ గర్ల్స్.
4. ఎక్‌స్టెప్ ఫౌండేషన్ (నందన్ నీలేకణి నేతృత్వంలో): 540 పాఠశాలల నుంచి 33 జిల్లాల్లో 5,000o పాఠశాలలకు విస్తరణ. 3–5 తరగతులకు తెలుగు, ఇంగ్లిష్, మ్యాథ్స్ బేసిక్స్.
5. ఫిజిక్స్ వాలా: ఇంటర్ విద్యార్థులకు NEET, JEE, CLAT ఉచిత శిక్షణ. పాఠశాల స్థాయిలో నుంచే పోటీ పరీక్షల సంసిద్ధత.
6. ఖాన్ అకాడమీ: 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు STEM వీడియో శిక్షణ.
7. ప్రజ్వల ఫౌండేషన్: బాలల భద్రత, రక్షణపై 6వ తరగతి నుంచి క్లాస్ 12 వరకు విద్యార్థుల కోసం కార్యక్రమాలు.
8. పైజామ్ ఫౌండేషన్: 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు కోడింగ్, కంప్యూటేషనల్ థింకింగ్ శిక్షణ.
9. ఎడ్యుకేట్ గర్ల్స్: స్కూల్‌కి దూరంగా ఉన్న 16,000o పిల్లలను తిరిగి స్కూల్‌కు చేర్పించటం, బాలికల అక్షరాస్యత పెంపొందించడం.
10. విద్యా రంగంలో విప్లవాత్మక మార్పుల దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు.
11. కార్యక్రమంలో విద్యా శాఖ ముఖ్యాధికారులు, NGO ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థలకు ఎన్నికల షెడ్యూల్

మొదటి పేజీ తరువాయి

నేటి క్యాబినెట్ సమావేశంలో ఈ అంశంపై చర్చించి, స్పష్టమైన తేదీలు ప్రకటిస్తాం అని తెలిపారు. తొలుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహిస్తామని, ఆ తర్వాత సర్పంచ్ , మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తామని చెప్పారు.

"ఎన్నికలకు రావడానికి 15 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. కావున, మీరు మీ గ్రామాల్లో చిన్న చిన్న లోటుపాట్లను వెంటనే గుర్తించి పరిష్కరించి, సిద్ధంగా ఉండాలి," అని మంత్రివర్యులు సూచించారు. రిజర్వేషన్ల ఆధారంగా గెలిచే అవకాశాలు ఉన్న అభ్యర్థులనే ఎంపిక చేయాలని సూచించారు. "ప్రజలలోకి సంక్షేమ పథకాల ప్రాధాన్యతను తీసుకెళ్లే బాధ్యత నాయకులదే. ఇప్పటికే అనేక పథకాలు ప్రజల దరి చేరాయి. రాబోయే వారం రోజుల్లో అర్హులైన రైతులకు రైతు భరోసా, సన్నాలకు రైతు బోనస్, వారి వారి ఖాతాల్లో జమ చేయబడుతుంది," అని మంత్రి పేర్కొన్నారు.

మీ గ్రామాల్లో లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేయించుకోవడమే కాదు, నిర్మాణం పూర్తి చేయించే బాధ్యత కూడా స్థానిక నాయకులదే. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తవ్వాలి అని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశం అనంతరం అన్ని మండలాల నేతలకు ప్రత్యేక సూచనలు చేసిన మంత్రి, గెలుపు కోసం క్రమబద్ధమైన ప్రణాళికతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

# నేడు ఏసీబీ విచారణకు కేటీఆర్



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు కు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ ) మరోసారి నోటీసులు జారీ చేసింది. ఫార్ములా ఈ రేసు కారు కేసులో ఆయనను జూన్ 16వ తేదీన ఉదయం 10 గంటలకు విచారణకు హాజరుకావాలని కోరారు. ఇదే కేసులో ఇది కేటీఆర్‌కు రెండోసారి నోటీసులు కావడం గమనార్హం. ఏసీబీ ఇప్పటికే మే 26వ తేదీన హాజరుకావాలని నోటీసులు ఇచ్చినప్పటికీ, కేటీఆర్ అప్పటికే విదేశీ పర్యటనలో ఉండటంతో విచారణకు హాజరు కాలేకపోయారు. తాజాగా విదేశీ పర్యటన ముగిసిన నేపథ్యంలో మరోసారి నోటీసులు పంపించడంతో బీఆర్ఎస్ వర్గాల్లో ఉద్విగ్నత నెలకొంది. నేటి విచారణలో ఏం జరుగుతుందన్నది రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.

ఫార్ములా ఈ రేసును తలపెట్టిన తీరుపై గత ఎనిమిది నెలలుగా ఏసీబీ విచారణ జరుపుతోంది. ఈ సమయంలో అనేక అధికారులను ప్రశ్నించగా, కేసులో విదేశాలకు ?55 కోట్లు మళ్లించడంపై ముఖ్యమైన ఆధారాలు వెలుగులోకి వచ్చాయి. మంత్రివర్గ ఆమోదం లేకుండా హెచ్ఎండీఏ నిధుల మళ్లింపు అంశంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కేసులో ఇప్పటికే ప్రస్తుత ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి తదితరులను ఏసీబీ విచారించింది. గతేడాది డిసెంబరు 19న ఫార్ములా ఈ రేసుకు సంబంధించి అధికారికంగా కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు, దర్యాప్తు లో భాగంగా కేటీఆర్‌ను కూడా ఒకసారి ప్రశ్నించారు. ఇప్పుడు మరోసారి విచారణకు పిలవడం కేసు వేగం పుంజుకుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# బీజేపీలో బీఆర్ఎస్ పార్టీ విలీనం.. కేంద్ర మంత్రి సంచలన వ్యాఖ్యలు



బీజేపీ లో బీఆర్ఎస్ పార్టీ విలీనం అవుతుందంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలకు బలం చేకూర్చుతూ.. ఇటీవలే ఎమ్మెల్సీ కవిత లేఖ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ బీజేపీపై మాట్లాడకపోవడం బిడ్డకు కోపం తెప్పించింది. ఈ నేపథ్యంలోనే బీజేపీలో బీఆర్ఎస్ పార్టీ విలీనంపై కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ఫుల్ క్లారిటీ ఇచ్చారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ లో బీఆర్ఎస్ ప్రాముఖ్యత పూర్తిగా తగ్గిపోయిందని అన్నారు. ప్రస్తుతం బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు బలమైన పార్టీలుగా నిలబడ్డాయని తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణ కూడా బీజేపీ హస్తగతం కాబోతోంది. ప్రభుత్వ ఏర్పాటు దిశగా కమలం పార్టీ వెళ్తుండటం శుభ పరిణామమని అన్నారు. మరో సంవత్సర కాలంలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బీజేపీలో చేరడం ఖాయమని జోస్యం చెప్పారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో పీఆర్పీ లో విలీనం అయిందని గుర్తు చేశారు. రాజకీయ మనుగడ కోసం తీసుకునే నిర్ణయాలు ముందుగానే ఊహించలేమని, ఎద్దైనా సాధ్యమేనని.. చూస్తూ ఉండండని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు.

## నేడు తెలంగాణ కేబినెట్ సమావేశం.. స్థానిక ఎన్నికల షెడ్యూల్‌పై చర్చ..!



మొదటి పేజీ తరువాయి

అదేవిధంగా కేబినెట్‌లో చర్చించే వివిధ అంశాలపై అవకాశం ఉంది. రైతులకు రైతు భరోసా ఇచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు టాక్ నడుస్తోంది. వీటితో పాటు ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో మరో గ్యారెంటీని అమలుకు కీలక నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ ఉందని విశ్వసనీయ సమాచారం అందుతోంది. కాగా, జూన్ నెలాఖరులో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ రాబోతోందని ఆదివారం ఉదయం మీడియాతో మాట్లాడారు. ఈ అంశంపై కేబినెట్‌లో చర్చించి ఎన్నికల తేదీపై స్పష్టత ఇస్తామని ప్రకటించారు. తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు.. ఆ తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తామని వెల్లడించారు.

## తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో లీడర్ కార్యక్రమం..

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యువత, మహిళలకు తెలంగాణ జాగృతి ఒక రాజకీయ శిక్షణ వేదికగా మారబోతుందని తెలిపారు. రాజకీయాల్లోకి యువత రావడం ద్వారా స్వచ్ఛమైన రాజకీయాలకు నాంది పడుతుందని ఆమె అభిప్రాయపడ్డారు.

ప్రశ్నించే తత్వానికి ప్రాధాన్యం

తెలంగాణ గడ్డ అంటే ప్రశ్నించే తత్వం అని కవిత పేర్కొన్నారు. ప్రశ్నించే తత్వం మనతో ఆగవద్దని, ముందు తరాలకూ ప్రశ్నించే తత్వాన్ని నేర్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో ప్రశ్నించే ఆలోచనలను ప్రోత్సహించడం ముఖ్యమని స్పష్టం చేశారు కవిత. దీని కోసం తెలంగాణ వ్యాప్తంగా ప్రతీ నెల మూడు రోజులపాటు శిక్షణా తరగతులు నిర్వహించబడతాయన్నారు. జులైలో హైదరాబాద్‌లో ప్రారంభించి, ఆగస్టు నుంచి జిల్లాల్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంపై ఆసక్తి ఉన్న ప్రతీ ఒక్కరూ ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొనాలని కవిత కోరారు. ఇది ఒక నిరంతర కార్యక్రమంగా కొనసాగుతుందని ఆమె వెల్లడించారు.

ప్రజాప్రతినిధుల విధులు


సర్పంచ్ నుంచి మొదలుకుని ఎమ్మెల్యే, ఎంపీ వంటి ప్రజాప్రతినిధుల విధులు, పరిధి, పరిమితులు అందరికీ తెలియాల్సిన అవసరం ఉందని కవిత ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజాసమస్యలను గుర్తించడం, వాటిని పరిష్కరించడం, అభివృద్ధికి నిధులు సాధించడం వంటి అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రజాసేవ చేయాలన్న సంకల్పం ఉంటే అన్ని దారులు ప్రజాసంక్షేమం వైపు వెళ్తాయని ఆమె అన్నారు.

యువత పాత్ర

యువత, మహిళలు, తెలంగాణ వాదాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రతీ ఒక్క నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ వస్తున్నామని కవిత పేర్కొన్నారు. చేసే పోరాటాలకు కూడా ఫలితం వచ్చే రోజు వస్తుందని ఆమె చెప్పారు. మహిళా రిజర్వేషన్ల చట్టం వచ్చినందున.. రాబోయే పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో 33 శాతం మహిళా అభ్యర్థుల నాయకులు కావాల్సిన అవసరం ఉంటుందని గుర్తు చేశారు. డీలిమిటేషన్ తర్వాత తెలంగాణలో అసెంబ్లీ సీట్లు 153కు పెరుగుతాయని, లోక్ సభ సీట్లు కూడా పెరుగుతాయని అన్నారు. కాబట్టి, మనం నాయకులను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ క్రమంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వచ్చే వరకూ ఉద్యమిస్తామని వెల్లడించారు కవిత.

# మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు లేఖ

మొదటి పేజీ తరువాయి



హరీష్ రావు లేఖలో పేర్కొన్న విధంగా, తెలంగాణ రాష్ట్రానికి గోదావరి జలాల్లో 969 టీఎంసీల వాటా ఉండగా, ఇప్పటివరకు 600 టీఎంసీల వినియోగం జరిగింది. కానీ కాళేశ్వరం ఎత్తిపోతల అదనపు నివేదిక, సమ్మక్కసాగర్, వార్ధా ప్రాజెక్టుల DPRలు ఇంకా కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. పోలవరం ద్వారా 80 టీఎంసీలను కృష్ణా డెల్టాకు తరలించినట్లయితే, గోదావరి ట్రిబ్యునల్ Annexure C ప్రకారం, తెలంగాణకు అదనంగా 157.5 టీఎంసీలు లభించాల్సిన హక్కు ఉందని హరీష్ రావు గుర్తుచేశారు. ఈ జలాలను SLBC, కల్వకుర్తి, పాలమూరు–రంగారెడ్డి, నెట్టెంపాడు, డిండి వంటి పాత ప్రాజెక్టులకు వినియోగించే అవకాశం కలుగుతుంది.

ఇటీవల ISRWD చట్టంలోని సెక్షన్ 3 ప్రకారం ట్రిబ్యునల్ పరిధిని విస్తరించడంలో కేసీఆర్ ప్రభుత్వం సాధించిన విజయం కూడా ఆయన గుర్తు చేశారు. సుప్రీంకోర్టులో వేసిన కేసుతో పాటు కేంద్రంతో చేసిన పదేళ్ల పోరాటం ఫలితంగా ఇప్పుడు 157.5 టీఎంసీల అదనపు వాటా కోసం వాదించే అవకాశం లభించిందన్నారు. తెలంగాణ నీటి హక్కులపై కేంద్రం ముందు గట్టిగా వాదించాల్సిన అవసరం ఉందని హరీష్ రావు సూచించారు. ఏపీ ఏకపక్ష నిర్ణయాలకు వ్యతిరేకంగా కేంద్రం అపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహించాలన్న డిమాండ్‌ను మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ద్వారా ముందుకు తీసుకెళ్లాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ కు వస్తున్న విమానంకు బాంబు బెదిరింపు




విమానం.. ఈ పదం వింటేనే ప్రాణం వణికిపోతోంది. కొన్ని రోజుల క్రితం ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలిన విషయం తెలిసిందే. అహ్మదాబాద్ లో చోటు చేసుకున్న ఈ ప్రమాదంలో 270 మంది ప్రాణాలు కోల్పోయారు. విమాన ప్రమాదాలు ప్రయాణికులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. తాజాగా ఓ విమానానికి బాంబు బెదిరింపు కలకలం రేపింది. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ కు వస్తున్న విమానంకు బాంబు బెదిరింపు వచ్చింది. జర్మని నుంచి పయనం అయిన విమానంకు బాంబు బెదిరింపు రావడంతో ఫ్రాంక్ ఫర్ట్ ఎయిర్పోర్ట్ కు తిరిగి వెళ్లింది విమానం. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ కి రావలసిన లుఫ్తాన్స ఎయిర్ లైన్స్ %టాం% 752 విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. ఈ ఘటనపై సంబంధిత అధికారులు అలర్ట్ అయ్యారు. బెదిరింపు కాల్ పై ఆరా తీస్తున్నారు.

# ఆపరేషన్ కగార్ దాడిని ఖండిస్తూ జూన్ 20న బంద్‌కు మావోయిస్టుల పిలుపు

మొదటి పేజీ తరువాయి

కామ్రేడ్ గౌతం, భాస్కర్ వంటి 30 ఏళ్ల విప్లవ అనుభవం కలిగిన నాయకులు ఈ ఆపరేషన్‌లో అమరులయ్యారని పేర్కొన్నారు. గౌతం విజయవాడలోని ఆయుర్వేద మెడికల్ కళాశాలలో విద్యార్థిగా ఉండగా, ఆర్ఎస్‌యూ ద్వారా ఉద్యమంలో చేరారు. 1981లో పూర్తిస్థాయి కార్యకర్తగా మారి, పలు ప్రాంతాల్లో మావోయిస్టు ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారు. భాస్కర్ అదిలాబాద్ డివిజన్‌లోని పలు గ్రామాల్లో పనిచేసి, రాష్ట్ర కమిటీ స్థాయికి ఎదిగారు.

ప్రభుత్వ బలగాలు ఈ దాడుల్లో విప్లవకారులను అణిచివేయాలనే లక్ష్యంతో ముందుకు సాగాయని మావోయిస్టులు విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు లబ్ధి కలిగించే విధంగా అడవుల్లోని ఆదివాసీలపై దాడులు కొనసాగుతున్నాయని ఆరోపించారు.

చర్చలకు తమ పార్టీ ఎప్పుడూ సిద్ధంగా ఉన్నప్పటికీ, గతంలో చర్చల నిమిత్తం వచ్చిన తమ ప్రతినిధి కామ్రేడ్ స్టధాకర్‌ను కూడా ప్రభుత్వం హత్యచేసిందని పేర్కొన్నారు. ప్రభుత్వం శాంతి చర్చల పేరుతో ప్రజలను మోసం చేస్తోందని, వాస్తవిక లక్ష్యం విప్లవ ఉద్యమాన్ని అణచివేయడమేనని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, ప్రభుత్వ అణచివేత చర్యలకు నిరసనగా జూన్ 20న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో బంద్ పాటించాలని ప్రజలకు మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది.

# జాతీయ లోక్ అదాలత్‌లో లక్ష 93వేల కేసుల పరిష్కారం!

మొదటి పేజీ తరువాయి

మొత్తం ఎఫ్ఐఆర్ లు కేసులు: 22,095, విపత్తు నిర్వహణ కేసులు 8,922,పెట్టీ కేసులు 84,601 మోటారు వాహన చట్టం కేసులు 71,527 పరిష్కరమైనట్లు వెల్లడించారు. సైబర్ క్రైమ్ బాధితులకు రూ.53.5 కోట్లు రిఫండ్ చేసినట్లు తెలిపారు.



సైబర్ క్రైమ్ బాధితులలకు అందజేసిన రిఫండ్ కమిషనరేట్ల పరంగా వివరాలు


హైదరాబాద్ 782 – 14.54 కోట్లు
సైబరాబాద్ 2,276 – 13.65 కోట్లు
రాచకోండ – 451 – 9.98 కోట్లు
టీజీసీఎస్బీ – 172 – 5.74 కోట్లు
సంగారెడ్డి – 206 – 1.42 కోట్లు

# ఇది నాపై చేసిన దాడి మాత్రమే కాదు

బీఆర్ఎస్ హాయంలో బీజేపీ నేతలు దర్మపురి అరవింద్‌తో సహా దాదాపు 200 మంది ఫోన్ నెంబర్లు ట్యాప్ చేసినట్లు ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఈ వార్తలపై బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆదివారం ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ రోజు ఉదయం నిద్రలేచిన వెంటనే నన్ను తీవ్రంగా కలవరపెట్టే కొన్ని భయానక విషయాలు బయటపడ్డాయని తెలిపారు. ఈ అక్రమ ఫోన్ ట్యాపింగ్ ఘటనపై కేంద్ర దర్యాప్తు సంస్థల ద్వారా వెంటనే పూర్తి స్థాయిలో విచారణ జరపాలని డిమాండ్ చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ని కోరారు. సీఎం రేవంత్ రెడ్డికి మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంతో సంబంధం ఉన్నందునా.. తెలంగాణ ప్రభుత్వం నేరస్థులపై చర్యలు తీసుకునే అవకాశం చాలా తక్కువ ఉండొచ్చని ఆరోపించారు. ఒక లోక్‌సభ సభ్యుడిగా నాకు ప్రజలు బాధ్యతనిచ్చారని, కానీ నా ఫోన్ కాల్స్, బెడ్‌రూమ్స్, బాత్రూంలను అక్రమంగా నిఘాలో పెట్టడానికి కాదన్నారు.

ఇది కేవలం రాజకీయ కక్ష కాదని, ఇది నేరపూరిత వేధింపులు అని పేర్కొన్నారు. 2019 నుండి నన్ను శారీరకంగా దాడి చేసి, నిరంతరం వేధిస్తున్నారని ఆరోపించారు. ఈ మొత్తం కుట్రకు మాజీ కేసీఆర్ కుటుంబమే మూలం, వారు రాష్ట్ర యంత్రాంగాన్ని వ్యక్తిగత నిఘా సాధనంగా ఉపయోగించారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ట్యాపింగ్ కేసుపై లోక్‌సభ స్పీకర్, కేంద్ర హెూమ్ మంత్రికి లేఖ రాయనున్నట్లు తెలిపారు. ఇది నా పై చేసిన దాడి మాత్రమే కాదు.. ఇది ప్రజాస్వామ్యం, ప్రజాప్రతినిధుల గౌరవంపై దాడి అని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసుపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారించాలని, దీనికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర హెూం మంత్రికి లేఖ రాయనున్నట్లు ట్వీట్ చేశారు.

# అందుకు అంగీకరిస్తే ఆపేస్తాం: ఇరాన్



అణుస్థావరాలే లక్ష్యంగా గగనతల దాడులకు దిగిన ఇజ్రాయెల్‌పై అంతే స్థాయిలో ప్రతిదాడి చేసిన ఇరాన్ కీలక ప్రకటన చేసింది. కేవలం ఆత్మరక్షణ కోసమే 'టెల్ అవీవ్'పై దాడి చేయాల్సి వచ్చిందని పేర్కొంది. ఇస్లామిక్ రిపబ్లిక్‌పై ఇజ్రాయెల్ సైనిక చర్యను నిలిపివేస్తే.. తాము కూడా దాడులు ఆపేస్తామని ప్రకటించింది. ఈమేరకు ఆ దేశ విదేశాంగశాఖ మంత్రి అబ్బాస్ అరాక్చీ వెల్లడించారు. శనివారం అర్ధరాత్రి నుంచి ఆదివారం వరకు వందల సంఖ్యలో క్షిపణులను ఇరాన్ ఇజ్రాయెల్‌పైకి ప్రయోగించిన సంగతి తెలిసిందే. ఈ దాడిలో సుమారు 10 మంది మృతి చెందగా.. 200 మంది వరకు గాయపడినట్లు ఇజ్రాయెల్ వెల్లడించింది.

పరిస్థితులు డిమాండ్ చేస్తే తప్ప ఇజ్రాయెల్‌తో వివాదాన్ని పొరుగుదేశాలకు విస్తరించాలని ఇరాన్ భావించడం లేదని అబ్బాస్ అరాక్చీపేర్కొన్నారు. మరోవైపు టెహ్రాన్ అణ్వాయుధాలు తయారు చేస్తే తమకు ముప్పు ఉందని, దానిని అడ్డుకునేందుకే అణు స్థావరాలపై దాడులు చేస్తున్నామని ఇజ్రాయెల్ వాదిస్తోంది. వాటిని సమూలంగా నేలమట్టం చేసేంత వరకు దాడులు కొనసాగిస్తామని చెబుతోంది. ఈ నేపథ్యంలో అబ్బాస్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

ఇజ్రాయెల్‌ది వ్యూహాత్మక తప్పిదం

ప్రపంచంలోనే అతిపెద్ద గ్యాస్ క్షేత్రమైన 'ది సౌత్ పార్స్ క్షేత్రం' ఇజ్రాయెల్ దాడి చేయడంపై అబ్బాస్ తీవ్రంగా మండిపడ్డారు. ఈ క్షేత్రాన్ని ఖతార్ భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నట్లు చెప్పిన ఆయన.. ఇజ్రాయెల్ దుందుడుకు చర్యకు ఇదో ఉదాహరణ అని అన్నారు. యుద్ధాన్ని విస్తరించాలన్న కాంక్షతోనే ఇలాంటి ప్రమాదకర చర్యకు పాల్పడిందని వ్యాఖ్యానించారు. "వివాదాన్ని పర్షియన్ గల్ఫ్ వరకు లాగడం ఓ వ్యూహాత్మక తప్పిదం, యుద్ధాన్ని ఇరానియన్ భూభాగం దాటి విస్తరించాలనే ఉద్దేశంతోనే ఇజ్రాయెల్ ఇలాంటి చర్యలకు పాల్పడుతోంది" అని అబ్బాస్ అన్నారు.

డేంజర్ లైన్ దాటేసింది

అంతర్జాతీయ చట్టాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ ఇరాన్‌లోని అణుస్థావరాలను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయెల్ ఇప్పటికే డేంజర్ లైన్ దాటేసిందని అబ్బాస్ అన్నారు. ఇరాన్– అమెరికా మధ్య అణు చర్చలను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఈ తరహా పరిస్థితులు ఎదురుకాకపోతే అమెరికాతో అణు ఒప్పందానికి మార్గం తెరిచే ఉండేదని అన్నారు. ఇజ్రాయెల్ దాడులకు అమెరికా మద్దతిస్తున్నట్లు తమ వద్ద ఆధారాలు ఉన్నాయని, అగ్రరాజ్యం గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోతే ఇజ్రాయెల్ తమపై దాడి చేసి ఉండేది కాదని తెలిపారు. తన తప్పు లేదని అమెరికా నిరూపించుకోవాలంటే ఇజ్రాయెల్ దాడులను బహిరంగంగా ఖండించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా టెల్ అవీవ్ చేస్తున్న దాడులపై ఐక్యరాజ్యసమితి ఉదాసీనత చూపిస్తోందని ఆరోపించారు. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించిన ఇజ్రాయెల్‌ను కాదని, పాశ్చాత్య దేశాలు ఇరాన్‌ను తప్పుబడుతున్నాయని అన్నారు.

క్రాంతి
# తెలంగాణ
epaper.krtvnews.com

## కేటీఆర్ పై కాంగ్రెస్ కక్ష సాధింపు చర్యలు



పరకాల,15 జూన్ (క్రాంతి న్యూస్ ): రాజకీయ కక్ష సాధింపు కోసమే కేటీఆర్ కు నోటీసులు ఇచ్చారని బిఆర్ఎస్వీ నడికూడ మండల అధ్యక్షులు దురిశెట్టి వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు ఏసీబీ రేవంత్ రెడ్డి చేతిలో కీలుబొమ్మల పనిచేస్తోందని ఆరోపించారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేసారు.

## వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో పర్యటించిన చల్లా ఇటీవలే మృతి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలకు కుటుంబాలకు పరామర్శ



పరకాల,15 జూన్ (క్రాంతి న్యూస్ ): హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం నడికుడ మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఇటీవలే మృతిచెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు వంగ మొగిలి,వంగ బొందయ్య, కన్నెబోయిన చంద్రయ్య కుటుంబాలను పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘించే విద్యా సంస్థల బస్సులను సీజ్ చేయాలి

### పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకాంత్ డిమాండ్

మంచిర్యాల,15 జూన్ (క్రాంతి న్యూస్ ): జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యా సంస్థలు నిబంధనలను బేఖాతరు చేస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. శ్రీకాంత్ తీవ్రంగా ఆరోపించారు.




నిబంధనలు పాటించని బస్సులను తక్షణమే సీజ్ చేసి, యాజమాన్యాలపై కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శ్రీకాంత్ మాట్లాడుతూ, ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా బస్సుల్లో సీట్ల సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించి రవాణా చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని పాఠశాలలు ఆటోలు మరియు టాటా ఏసీలలో సైతం విద్యార్థులను తరలిస్తున్నాయని, ఇది అత్యంత ప్రమాదకరమని అన్నారు. ఇటువంటి విద్యాసంస్థలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న బస్సులను సీజ్ చేయాలని, యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ కొన్ని ప్రధాన డిమాండ్లను లేవనెత్తింది: ప్రథమ చికిత్స కిట్: ప్రైవేట్ విద్యా సంస్థల ప్రతి బస్సులో ప్రథమ చికిత్స పెట్టె, అవసరమైన మందులు తప్పనిసరిగా ఉండాలి. అగ్నిమాపక పరికరాలు: ప్రతి బస్సులో ఫైర్ అలారం మరియు మంటలు ఆర్పే పరికరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. అత్యవసర నిష్క్రమణ,, అత్యవసర సమయంలో పగలగొట్టి బయటికి వచ్చేలా గ్లాస్ ఉండాలి. కిటికీలకు ఇంప గ్రిల్స్ ఏర్పాటు చేయాలి. ప్రతి బస్సులో ఒక సహాయకుడిని నియమించాలి. సురక్షిత రవాణా బస్సులో విద్యార్థులు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు డ్రైవర్‌కు స్పష్టంగా కనిపించేలా కుంభాకార అద్దాలు అమర్చాలి. సీట్ల సామర్థ్యం మేరకే విద్యార్థులను ఎక్కించాలి. డ్రైవర్ భద్రత ప్రతి బస్సులో ఒక చోదకుడిని నియమించుకోవాలి. ప్రతి 3 నెలకు ఒకసారి అతని కంటి చూపు, రక్తపోటు పరీక్షలు చేయించాలి. బస్సు రంగు మరియు వివరాలు: బడి బస్సులు పసుపు రంగులోనే ఉండాలి. ఇరువైపులా విద్యాసంస్థ పేరు, చిరునామా, ఫోన్ నెంబర్లు తప్పనిసరిగా రాయాలి.ఈ నిబంధనలు పాటించని విద్యాసంస్థల బస్సులను తక్షణమే సీజ్ చేయాలని, దీనిపై ఆర్టీఓ స్పందించి సమగ్ర తనిఖీలు నిర్వహించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) డిమాండ్ చేసింది. విద్యార్థుల భద్రత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని పీడీఎస్‌యూ స్పష్టం చేసింది.

## నాగసానిపల్లి లో బొమ్మ బోడుసు ఆడుతున్న వారి పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి





మెదక్, 15 జూన్ (క్రాంతి న్యూస్ ): జిల్లా ఎస్పీ. శ్రీ.డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు పాపన్నపేట్ మండలలోని నాగసానిపల్లిలో బొమ్మ బోడుసు ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఈరోజు టాస్ఫోర్స్ పోలీసులు రైడ్ నిర్వహించారు. ఈ రైడ్ చేయగా బొమ్మ బోడుసు ఆడుతున్న 13 మందిని అదుపులోకి తీసుకోవడం జరిగింది.ఆటలో పాల్గొన్న వారి పై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి 14,330 రూపాయల నగదు అలాగే 3 మొబైల్ ఫోన్లు, స్వాధీనం చేసుకొని పాపన్నపేట్ పోలిస్ స్టేషన్ లో అప్పగించినట్లు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీ.డి. రాజా రెడ్డి గారు తెలిపారు. ఈ విషయం పై జిల్లా ఎస్పీ శ్రీ.డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ గారు మాట్లాడుతూ...ముఖ్యంగా యువత ఇలాంటి ఆన్ లైన్ బెట్టింగ్, క్రికెట్ బెట్టింగ్, జూదం, పేకాట ఆడుతూ అత్యాశకు పోయి జీవితాలు పాడుచేసుకోవద్దు, ఆర్థికంగా నష్ట పోవడంతో పాటు, కేసులు నమోదయ్యితే ఉద్యోగ అవకాశాలు, ఇతర అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని కాబట్టి ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకూడదని తెలియజేశారు. పేకాట, ఆన్ లైన్ మట్కా, జూదం, క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడే వారి సమాచారం తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతాము అని జిల్లా ఎస్పీ గారు తెలియచేశారు. ఈ టాస్క్ లో పాల్గొన్న వారు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీ. డి.రాజా రెడ్డి గారు పిసిలు నాగరాజు, దత్తు, చిట్టిబాబు, ప్రశాంత్, బి. ప్రశాంత్ ఆంజనేయులు పాల్గొన్నారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్ లో మొత్తం (5277) కేసులు పరిష్కరించబడినాయి

### అని జిల్లా ఎస్పీ శ్రీ. డి. వి. శ్రీనివాస రావు ఐపిఎస్ తెలిపారు



జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా మెదక్ జిల్లా పోలీస్ పరిధిలో ఉన్న వివిధ పోలీసు స్టేషన్లలో నమోదైన అండర్ ఇన్వెస్టిగేషన్ మరియు కోర్టు విచారణలో ఉన్న ఐపిసి కేసులు (313) డ్రంక్ అండ్ డ్రైవ్, ఎంవీ యాక్ట్ కేసులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన కేసులు (4429). ఈపెట్టి కేసులు, బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన మరియు తదితర ఈపెట్టి కేసులు (535).మొత్తం కేసులు (5277)ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ. డి. వి. శ్రీనివాస రావు ఐపిఎస్ గారు మాట్లాడుతూ పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది గత వారం రోజుల నుండి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని, మరియు ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించినందున ఈ కేసులు పరిష్కరించబడినాయి అని తెలిపారు. కేసుల పరిష్కారానికి కృషి చేసిన జిల్లా పోలీస్ అధికారులను సిబ్బంది ఎస్పీ గారు అభినందించారు. త్వరలో కోర్టు సిబ్బందికి, ప్రతిరోజు మానిటర్ చేసిన ఇన్స్పెక్టర్ లకు, SHO%లకు రివార్డ్స్ అందజేస్తామని తెలిపారు.

## ఘనంగా సాయి బాబు చౌదరి జన్మదిన వేడుకలు




కూకట్ పల్లి,15 జూన్ (క్రాంతి న్యూస్ ): బి ఆర్ ఇన్ఫ్రా చైర్మన్ టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయి బాబు చౌదరి 50 వ జన్మదిన వేడుకలు కూకట్పల్లి సర్దార్ పటేల్ నగర్ కాలనీ లోని ఆయన నివాసం వద్ద ఘనంగా జరిగాయి ఈ వేడుకలకు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు. ఎమ్మెల్సీ నవీన్ రావు. ప్రముఖ సినీ నటుడు మురళీమోహన్. పలువురు కార్పొరేటర్లు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు పెద్ద ఎత్తన పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సాయిబాబా చౌదరి మాట్లాడుతూ నా జన్మదినం సందర్భంగా నాకు ప్రత్యక్షంగాను పరోక్షంగాను పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు.

## ప్రైవేట్ స్కూళ్లను తనిఖీలు చేయడంలో విద్య అధికారులు విఫలం

### డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి.

ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా సి బి ఎస్ సి ఐఐటి నీటు ఈటెక్నో ఒలంపియాడ్ ఐపీఎల్ అని తోక లు పేర్లు పెట్టుకుంటూ అమాయక విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్న ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి డిమాండ్ చేశారు. స్థానిక డివైఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవడంలో జిల్లా విద్యాధికారి నిమ్మకు నీరుతున్న వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. బహిరంగంగా ఎలాంటి అనుమతులు లేకుండా వివిధ రకాల తోక పేర్లు పెట్టుకుంటూ తల్లిదండ్రులను ఆకర్షించుకుంటూ లక్షలలో ప్రవేట్ స్కూల్ యాజమాన్యాలు యూనిఫాము అడ్మిషన్ బుక్స్ లు టైలు బెల్టులు షూస్లో స్కూల్ హాస్టల్ ఫీజుల పేరుతో పాఠశాల యాజమాన్యాలు వ్యాపార దృక్పథంతో స్కూళ్లను నెలకొల్పి బహిరంగంగా వ్యాపారం చేస్తున్న గాని విద్యాధికారులు ప్రభుత్వము చూసి చూడనట్లు వ్యవహరిస్తూ పరోక్షంగా విద్యాధికారులు ప్రోత్సహిస్తున్నట్లు పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. స్కూల్ యాజమాన్యాలు విద్యా వ్యాపారం నడిపిస్తున్న గాని అధికారులు నేటి వరకు ఎందుకు తనిఖీలు నిర్వహించకుండా చూస్తున్నారని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వము ఫీజుల నియంత్రణ చట్టం పక్కడ బంద్ గా అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు స్కూళ్లకు అనుసంధానంగా హాస్టల్లో నెలకొల్పి ప్రభుత్వ ఆహారపు అధికారుల దగ్గర ఎలాంటి అనుమతులు తీసుకోకుండా వారి ఇష్టానుసారంగా ఈరోజు విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఏర్పాటు చేయకుండానే లక్షలలో ఫీజులు వసూలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆహారపు తనిఖీ అధికారుల దగ్గర హాస్టళ్లకు అనుమతులు తీసుకొని రోజువారి పట్టికలను బహిరంగంగా పెట్టాలని స్కూల్ యాజమాన్యాలకు ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా గౌరవ కలెక్టర్ గారు తక్షణమే స్పందించి నిబంధనలకు విరుద్ధంగా అర్హులైన ఉపాధ్యాయులను పెట్టకుండా కొంతమంది ప్రవేట్ స్కూల్ యాజమాన్యాలు వ్యాపార దృక్పథంతో నడిపిస్తున్న ప్రవేట్ స్కూల్ యాజమాన్యాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు అభిరామ్ రాకేష్ సంపత్ నిశాంత్ రెడ్డి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.




## దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలి ఏబీవీపీ శ్రీనాథ్

కూకట్ పల్లి,15 జూన్ (క్రాంతి న్యూస్ ): విద్యార్థి నాయకుడు ఆదిత్యపై హత్యాయత్నం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలి – ఏబీవీపీ కూకట్‌పల్లి విభాగ్ కన్వీనర్ ఆత్మకూరి శ్రీనాథ్ అన్నారు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే పోరాటంలో అగ్రగామిగా నిలుస్తున్న విద్యార్థి నాయకుడు సావుల ఆదిత్యపై జూన్ 12 రాత్రి జరిగిన హత్యాయత్నంపై తీవ్రంగా స్పందిచారు ఏబీవీపీ కూకట్‌పల్లి విభాగ కన్వీనర్ ఆత్మకూరి శ్రీనాథ్. ఈ దాడిలో నిండు దినంలో గూండా చర్యలకు పాల్పడిన దుండగులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కూకట్‌పల్లి బస్టాండ్ వద్ద ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో శ్రీనాథ్ మాట్లాడుతూ "విద్యార్థి హక్కుల కోసం రాజ్యాంగబద్ధంగా శాంతియుతంగా పోరాడుతున్న ఆదిత్యపై పదునైన ఆయుధాలతో హత్యాయత్నం జరగడం గర్భితమైన కుట్ర. ఇది కేవలం వ్యక్తిగత స్థాయిలో జరిగిన దాడి కాదు ఇది ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నించే స్వరాలపై చేసిన దాడి" అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు."ప్రజాస్వామ్యాన్ని భరించలేని దుర్మార్గ శక్తులు, భయపెట్టే ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఏబీవీపీ కార్యకర్తలు ఎప్పుడూ వెనక్కి తగ్గలేదు, భయపడలేదు. తుపాకుల బెదిరింపులకు గుండె దడిచే వారు మేము కాదన్న విషయాన్ని చరిత్రే రుజువు చేసింది," అన్నారు శ్రీనాథ్.అలాగే, "ఈ రాష్ట్రంలో ఇప్పటివరకు 42 మంది ఏబీవీపీ కార్యకర్తలు ప్రాణత్యాగాలు చేసినా, ఉద్యమం వాడిపోయిన దాఖలాలేవీ లేవు. విద్యార్థుల హక్కుల కోసం, అవగాహన కోసం మేము నిరంతరం కృషి చేస్తూనే ఉంటాం" అని స్పష్టం చేశారు.హత్యాయత్నం జరిగిన మూడు రోజులు గడుస్తున్నా నిందితులను పోలీసులు అరెస్టు చేయకపోవడం అత్యంత దురదృష్టకరం. ఇది మంత్రులు ఉన్న నియోజకవర్గంలో జరగడం, ప్రభుత్వ ప్రతిస్పందన లేకపోవడం ప్రజాస్వామ్యానికి తలవంపు," అని ధ్వజమెత్తారు. అంతేకాక, "పోలీసులకు ఏబీవీపీ పూర్తి సహకారం అందిస్తుంది. కానీ బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడంలో ఆలస్యం జరగడం ఎంతమాత్రం సహించదగినది కాదు" అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జిల్లా కన్వీనర్ బాలకృష్ణ, హైదరాబాద్ మహానగర సంయుక్త కార్యదర్శి భరత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందు, రాఘవేంద్ర, సిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వంశి, నగర కార్యదర్శులు ధనంజయ్, ఆకాశ్, శ్రీరామ్, ప్రణయ్, అలాగే కార్యకర్తలు సాయి, విఘ్నేశ్, కళ్యాణ్, రామ్మోహన్, నిఖిల్, చరణ్, సాయి, ప్రశాంత్, మినీ, రవి, శంకర్, గౌరవ్ రాణా తదితరులు పాల్గొన్నారు.




KR TV క్రాంతి
ఆంధ్రప్రదేశ్
epaper.krtvnews.com

## విశాఖ స్టీల్ ప్లాంట్ మూడో బ్లాస్ట్ ఫర్నేస్ పునఃప్రారంభం



విశాఖపట్నం,15 జూన్ ( క్రాంతి న్యూస్ ): విశాఖ స్టీల్ ప్లాంట్ మూడో బ్లాస్ట్ ఫర్నేస్ పునఃప్రారంభమైంది. దీంతో స్టీల్ ప్లాంట్‌లో పూర్తి స్థాయి ఉత్పత్తికి మార్గం సుగమమైంది. స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణలో ఇదో మైలురాయని కేంద్రమంత్రి శ్రీనివాస్‌వర్మ ట్వీట్ చేశారు. ఇప్పటికే రెండు బ్లాస్ట్ ఫర్నేస్‌లు వందశాతం సామర్థ్యంతో పనిచేస్తున్నాయన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సహకారంతో కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి నేతృత్వంలో స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ కోసం చేసిన కృషికి ఇప్పుడు ప్రతిఫలం లభించిందన్నారు.

## కేంద్రం గుడ్ న్యూస్.. ఏపీలో వారందరికీ వడ్డీలేని రుణాలు!



ఏపీ ,15 జూన్ ( క్రాంతి న్యూస్ ):ఆంధ్రప్రదేశ్?లోని పొగాకు రైతులకు కేంద్రం శుభవార్త వినిపించింది. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ .. ఆదివారం ఏపీలో పర్యటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పీయూష్ గోయల్ భేటీ అయ్యారు. ఈ భేటీలో రాష్ట్రంలోని వివిధ అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లు, ఆక్వా ఎగుమతులు, మ్యాంగో పల్ప్ మీద జీఎస్టీ తగ్గింపు, పామాయిల్‌పై దిగుమతి సుంకం తగ్గింపు వంటి అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు.

పొగాకు బోర్డు ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో పొగాకు కొనుగోళ్ల కోసం రూ.150 కోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరారు. పొగాకు ధరలు తగ్గిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే రూ.300 కోట్లతో 20 మిలియన్ కేజీలు కొనుగోలు చేస్తున్నట్టు కేంద్ర మంత్రికి చంద్రబాబు వివరించారు. ఇందులో రూ. 150 కోట్లు పొగాకు బోర్డు భరించేలా చూడాలని కోరారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో ఏడు చోట్ల పొగాకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పొగాకు ఉత్పత్తి, మార్కెటింగ్ వంటి అంశాలను పొగాకు బోర్డు ద్వారా నియంత్రించాలని కోరిన చంద్రబాబు.. ఆ మేరకు చట్టసవరణ చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. పామాయిల్ దిగుమతి సుంకాన్ని 10 శాతానికి తగ్గించడం వల్ల ఏపీలోని పామాయిల్ రైతులకు సరైన ధర రావడం లేదన్న చంద్రబాబు.. వారు నష్టపోతారని కేంద్ర మంత్రికి వివరించారు. ఈ నేపథ్యంలో పామాయిల్ దిగుమతి సుంకం తగ్గింపుపై మరోసారి ఆలోచన చేయాలని కోరారు.

ఆక్వా ఎగుమతులపై అమెరికా విధించిన సుంకాల విషయంలో అగ్రరాజ్యంతో చర్చలు జరపాలని.. అమెరికా 27 శాతం సుంకాల విధింపుతో ఏపీలోని 8 లక్షల మంది ఆక్వా రైతులు ఇబ్బందులు పడుతున్నారని పీయూష్ గోయల్‌కు వివరించారు. ఆక్వా రైతులపై ఈ భారాన్ని తగ్గించేలా చొరవ తీసుకోవాలని కోరారు. అలాగే మ్యాంగో పల్ప్ మీద జీఎస్టీని 12 నుంచి 5 శాతానికి తగ్గించాలని చంద్రబాబు పీయూష్ గోయల్‌ను కోరారు.

మరోవైపు చంద్రబాబుతో భేటీ తర్వాత పీయూష్ గోయల్ గుంటూరుకు వెళ్లారు. గుంటూరు పొగాకు బోర్డు కార్యాలయంలో ఎన్ఐసీడీసీ, అధికారులతో భేటీ అయ్యారు. పొగాకు రైతుల సమస్యలు, కొనుగోళ్లపై చర్చించారు. బర్లీ పొగాకు ధరలు, కొనుగోళ్ల అంశంపై పీయూష్ గోయల్ సమీక్షించారు. పరిమితికి మించి పొగాకు పండించటంతోనే సమస్య ఏర్పడిందని పీయూష్ గోయల్ అభిప్రాయపడ్డారు. మరోవైపు పొగాకు బోర్డు ద్వారా పొగాకు రైతుల పిల్లల ఉన్నత చదువుల కోసం వడ్డీ లేని రుణాలు అందిస్తున్నారు. ఈ రుణాల కాలపరిమితిని మరో ఐదేళ్లు పెంచాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

## మందు మీద అధనంగా జీఎస్టీ ఏంటి? మాజీ మంత్రి అప్పలరాజు ప్రశ్న....



ఏపీ ,15 జూన్ ( క్రాంతి న్యూస్ ): కూటమి నాయకులు మట్టి, గ్రావెల్ మీద దోచుకుని లోకల్ జీఎస్టీ వేస్తున్నారని మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. మందు మీద అధనంగా జీఎస్టీ ఏంటి? అని ప్రశ్నించారు. ప్రతి మద్యం బాటిల్ మీద రూ.10 అదనంగా తీసుకోవడం వాస్తవం కాదా? అని నిలదీశారు. ఎమ్మెల్యే ప్రమేయం లేకపోతే అధనపు వసూళ్లు ఆపాలని డిమాండ్ చేశారు. గాడిదలు కాయడానికే ఎమ్మెల్యే అయిపోతారని సెటైర్ వేశారు. సారాతో రాజీకీయాలేంటి ? అని మండిపడ్డారు. అధనపు వసూళ్లలో ఎమ్మెల్యే ప్రమేయం ఉందని ఆరోపించారు. గతంలో పలాస నియోజకవర్గంలో శివాజీ , ఆయన అల్లుడు అధనంగా లోకల్ అల్లుడు ట్యాక్స్ వసూలు చేశారని ఆరోపణలు చేశారు.

అందుకే పవన్ కళ్యాణ్ పెట్టిన పేరు అల్లుడు టాక్స్ అని మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు.. పలాస నియోజకవర్గంలో 22 మద్యం షాపులు ఉన్నాయని తెలిపారు. రోజుకు సగటున 550 మద్యం , 350 బీర్ కేస్ లు విక్రయిస్తారన్నారు. రోజుకు 30 వేల బాటిళ్లు అమ్మకాలు జరుగుతాయని.. బాటిల్ పై అధనంగా రూ . 10 లోకల్ జీఎస్టీ పేరిట అక్రమ వసూళ్లు చేసి.. నెలకు రూ. 90 లక్షలు ప్రజల నుంచి దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు వచ్చిన తర్వాత లోకల్ జీఎస్టీ అధనంగా యాడ్ అయ్యిందని ఎద్దేవా చేశారు.

## జగన్ క్షమాపణ చెప్పాల్సిందే..

### మచిలీపట్నంలో మహిళల నిరసన ప్రదర్శన




మచిలీపట్నం,15 జూన్ ( క్రాంతి న్యూస్ ):కృష్ణాజిల్లా మచిలీపట్నంలో మహిళలు కదం తొక్కారు. దేవతల రాజధాని అమరావతిపై మాజీ సీఎం జగన్ తన సొంత మీడియాలో చేస్తోన్న విష ప్రచారాన్ని నిరసిస్తూ నగరంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. తెలుగు మహిళా విభాగం జిల్లాశాఖ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ నుంచి లక్ష్మీటాకీస్ వరకు వందలాది మంది మహిళలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం లక్ష్మీటాకీస్ సెంటర్‌లో మానవహారంగా ఏర్పడి జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా తెలుగు మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత మాట్లాడుతూ.. అమరావతి మహిళలను కించపర్చేలా కొమ్మినేని శ్రీనివాసరావు, కృష్ణంరాజుతో మాట్లాడించిన జగన్, భారతీరెడ్డి మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలను దేవతలుగా భావించే మన దేశంలో జగన్ అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

## నాగాలమ్మ ఆలయం కూల్చివేతపై స్పందించిన ప్రభుత్వం..



తిరుపతి ,15 జూన్ ( క్రాంతి న్యూస్ ):తిరుపతి రూరల్ (మం) దామినీడులో నాగాలమ్మ ఆలయం కూల్చివేతపై ప్రభుత్వం స్పందించింది. ప్రభుత్వ సూచన మేరకు ఆర్డీవో, డిఎస్పీ ఇరువురితో సమాలోచన జరిపారు. కూల్చి వేసిన ప్రాంగణాన్ని యధావిధిగా గ్రామస్థులకు వదిలేయాలని కృష్ణమూర్తి నాయుడుకి ఆదేశాలు జారీ చేశారు. నేలమట్టం చేసిన ప్రాంతంలోనే తిరిగి ఆలయాన్ని పునర్ నిర్మించాలని సూచించారు. నెలరోజుల్లో ఆలయ నిర్మాణాన్ని యధావిధిగా నిర్మిస్తానని కృష్ణమూర్తి నాయుడు అంగీకరించారు.

కాగా.. నిన్న తిరుపతి రూరల్ మండలం దామినేడులో ఉద్రిక్తత చోటు చేసుకుంది. భూవివాద నేపథ్యంలో స్థానికంగా ఉన్న ఓ ఆలయాన్ని కృష్ణమూర్తినాయుడు అనే వ్యక్తి నేలమట్టం చేశారు. దీంతో ఆగ్రహానికి గురైన గ్రామస్థులు అడ్డుకున్నారు. కృష్ణమూర్తి వర్గం తిరగబడటంతో ఒక్కసారిగా గ్రామస్థులు సైతం మూకుమ్మడి దాడి చేశారు. ఇరువర్గాల మధ్య కర్రలు, రాళ్లతో పరస్పర దాడులు జరిగాయి. రంగంలోకి దిగిన పోలీసులు కృష్ణమూర్తినాయుడు, ఆయన అనుచరులను తిరుచానూరు స్టేషన్‌కు తరలించి దర్యాప్తు చేసి ఈ నిర్ణయానికి వచ్చారు.

## తల్లికి వందనం సూపర్ సక్సెస్.. జగన్ కడుపుమంట మూడింతలు పెరిగింది: లోకేశ్




అమరావతి,15 జూన్ ( క్రాంతి న్యూస్ ):తల్లికి వందనం సూపర్ సక్సెస్ అవ్వటంతో తల్లుల కళ్లలో ఆనందం చూసి జగన్ రెడ్డి కడుపు మంట మూడింతలు పెరిగిందని మంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. మరోసారి తన విష పత్రికలో ఫేక్ ప్రచారానికి తెరలేపారని మండిపడ్డారు. ఆరుగురు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్న తల్లులు, అనాథ శరణాలయాల్లో ఉంటున్న పిల్లలకు ఇంకా డబ్బులు జమ చేయలేదని వెల్లడించారు. గ్రామ సచివాలయం, వార్డు సచివాలయం సిబ్బంది ఫీల్డ్ వెరిఫికేషన్ చేసిన తరువాత మాత్రమే వారికి నిధులు విడుదల అవుతాయన్నారు. దొంగ లెక్కలు, డబ్బులు కొట్టేయడం జగన్ రెడ్డి బ్రాండ్ అని దుయ్యబట్టారు. వైకాపా పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలే అందరూ చేస్తారనుకుంటే ఎలా అని ప్రశ్నించారు. మాది ప్రజా ప్రభుత్వం తప్పు చెయ్యం.. చెయ్యనివ్వమని స్పష్టం చేశారు. జగన్ రెడ్డికి కడుపు మంటగా ఉన్నట్టుంది.. రెండు ఈనో ప్యాకెట్లు పంపిస్తాను వాడండి.. కాస్త తగ్గుతుందని ఎద్దేవా చేశారు.

## వైకాపా సంఘ విద్రోహ కార్యక్రమాలను చూస్తూ ఊరుకోం: మంత్రి పార్ధసారధి



అమరావతి,15 జూన్ ( క్రాంతి న్యూస్ ):పొదిలిలో వైకాపా నేతలు చేసిన ర్యాలీకి.. వారి ప్రవర్తనకు ఏమాత్రం సంబంధం లేదని ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఎవరైనా వస్తే తొక్కిపడేస్తామంటూ వారు ప్లకార్డులు ప్రదర్శించారని చెప్పారు. రైతుల ముసుగులో మహిళలు, పోలీసులపై రాళ్లు విసిరారని తెలిపారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్థసారథి మాట్లాడారు. ఈ సందర్భంగా పొదిలి ఘటనపై వీడియోలను ఆయన ప్రదర్శించారు.

"వైకాపా కార్యకర్తలు ప్రవర్తిస్తున్న తీరును రైతులు గుర్తించాలి. ప్రజా సమస్యలపై ఆ పార్టీకి చిత్తశుద్ధి లేదు. నిజంగా అలా ఉంటే రైతుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలి. జగన్ పదవీకాంక్షతో అసెంబ్లీ ఎగ్గొట్టారు. ప్రజా సమస్యలు ప్రస్తావించకుండా ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాలని కోరారు. వైకాపా ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వచ్చినా ప్రజాసమస్యలు ప్రస్తావించరు. రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిందని జగన్ అసత్యాలు చెబుతున్నారు. నేర ప్రవృత్తిని వైకాపా ప్రోత్సహిస్తోంది. రాష్ట్రానికి ఉన్న బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీయాలని చూస్తోంది. ఆ పార్టీ సంఘ విద్రోహ కార్యక్రమాలను చూస్తూ ఊరుకోం" అని మంత్రి హెచ్చరించారు.

KR TV మన క్రాంతి ఇది వాస్తవ పత్రిక...



## నంది అవార్డుతో మెరిసిన కవి పరమేశ్వర్ వడ్డెకొత్తపల్లికి అరుదైన గౌరవం



పెద్దవంగర,15 జూన్ (క్రాంతి న్యూస్ ): హైదరాబాద్‌లోని చిక్కడపల్లి త్యాగరాయ గానసభ ప్రాంగణంలో ఆదివారం తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కవి సమ్మేళనం సాహిత్య ప్రియులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సాంస్కృతిక వేదికపై మహబూబాబాద్ జిల్లా, పెద్దవంగర మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి బిర్రు పరమేశ్వర్ తన అద్భుత కవితా గానం ద్వారా నూతన తరం భావాలకు ప్రతిధ్వనిగా నిలిచారు. పరమేశ్వర్ ప్రతిభను గుర్తించిన నిర్వాహకులు, ఉత్తమ కవిగా ఎంపిక చేసి, సినీ నటి శ్వేత బసరాజ్ చేతుల మీదుగా నంది అవార్డు అందజేసారు. అంతేకాకుండా ప్రశంసాపత్రం, శాలువాతో ఘనంగా సత్కరించారు. వడ్డె కొత్తపల్లి గ్రామస్థులు, పెద్దవంగర మండల ప్రజలు, తోటి ఉద్యోగులు పరమేశ్వర్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## ఆపరేషన్ కగారు పేరిట కొనసాగుతున్న హత్యాకాండని వెంటనే ఆపాలి

### ఈనెల17 మహా ధర్నా వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన వామపక్ష పార్టీల నేతలు



రామగుండం,15 జూన్ (క్రాంతి న్యూస్ ): మోడీ ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టు పార్టీతో బేషరట్టుగా శాంతి చర్చలు జరపాలనీ అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో జిల్లా వామపక్ష పార్టీలకు ఆధ్వర్యంలో గోదావరిఖని చౌరస్తాలో ఈనెల 17న హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద జరిగే మహాధర్నా వాల్ పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా వామపక్ష పార్టీల నాయకులు సీ పీ ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐ కృష్ణ, సిపిఐ నాయకులు శనిగరం చంద్రశేఖర్, సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్‌లిలు మాట్లాడుతూ..ఆపరేషన్ కగార్ పేరిట 2024 జనవరి నుండి మావోయిస్టులను అణిచివేసే పేరట ప్రారంభించిన యుద్ధం ఆదివాసులతో పాటు మావోయిస్టు పార్టీ నాయకులను కార్యకర్తలను బూటకపు వెనకౌంటర్ల పేరిట హత్యలు చేస్తున్నారన్నారు. గత 17 నెలల్లో చంపేసిన దాదాపు 540 మంది లో మూడోవంతు పైగా ఆదివాసులే ఉన్నారు. అభివృద్ధి పేరిట రాజ్యాంగం చట్టాలలో పేర్కొన్న ఆదివాసుల హక్కులను కాలరాశి వేయుట జరుగుతుందనీ అక్కడ ప్రకృతి వనరులను ఖనిజ సంపదను స్వదేశీ ,విదేశీ కార్పొరేట్లకు అప్పగించే లక్ష్యంగా ఈ హత్యాకాండ సాగుతుందన్నారు. మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి సహా 28 మందిని మే 21న చంపిన తర్వాత రెండవ రోజునే లాయిడ్ లోహాలు ఖనిజాల కంపెనీకి 2.057 ఎకరాలు అప్పగిస్తూ ఒక లక్ష ఇరవై మూడు వేల చెట్లను నరకడానికి కేంద్ర పర్యావరణ శాఖ అనుమతి ఇవ్వటం యాదృచ్ఛకం కాదు. ఆదివాసులను అక్కడి నుండి తరిమేయటానికి అన్ని విధాల ప్రయత్నాల దాడిలో భాగంగానే ఈ యుద్ధం సాగుతోందన్నారు. అన్ని తరగతుల ప్రజల హక్కులపై మోడీ ప్రభుత్వం సాధిస్తున్న ఫాసిస్టు దాడిలో ఇది భాగం. ఆదివాసీలతో సహా మావోయిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలను నిర్మూలించే ఆపరేషన్ కగార్ ను ఆపివేయాలని కాల్పుల విరమణ మోడీ ప్రభుత్వం ప్రకటించి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17న హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద జరిగే మహాధర్నా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు ఈ నరేష్, జీ సత్యనారాయణ రెడ్డి, తోకల రమేష్, ఈ రామకృష్ణ, ఐ రాజేశం, బతుకుల రాజన్న, వైకుంఠం, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ విగ్రహానికి పూజలు చేసి పనులు ప్రారంభించిన నాయకులు బోడకుంట సుభాష్



రామగుండం,15 జూన్ (క్రాంతి న్యూస్ ): అంతర్గం మండల కేంద్రం లో గత కొన్ని సంవత్సరాలనుండి పూజలు లేక వెల బోయిన విగ్రహం కు మంత్రోచ్చరణాల మధ్య పూజలు నిర్వహించి, కొబ్బరికాయ లు కొట్టి పనులు ప్రారంభించారు... విగ్రహం చుట్టూ ఉన్న ముళ్లపోదలు తొలగించారు. ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో హిందూ సంఘాల ప్రతినిధులు బోడకుంట సుభాష్, లోకనాతం, యాదవరెడ్డి, మహేష్ గౌడ్, రమేష్, మోహన్ రావు, శ్రీను సేటు, మల్లారెడ్డి, మాడ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ ప్రధాన కార్యదర్శులుగా నియమితులైన నాగ సీతారాములు, మోత్కూరి ధర్మారావులకు ఘన సన్మానం



భద్రాద్రి కొత్తగూడెం ,15 జూన్ (క్రాంతి న్యూస్ ): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ప్రధాన కార్యదర్శులుగా ఇటీవల నియమితులైన కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, మోత్కూరి ధర్మారావులను మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువ కప్పి సన్మానం చేసిన నేతలు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆకునూరి కనకరాజు, ఆకునూరి సుప్రియ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో నిబద్ధతతో పనిచేస్తూ, కార్యకర్తలకు అండగా నిలిచిన ఈ ఇద్దరు నేతలను పార్టీ గుర్తించి ప్రధాన కార్యదర్శులుగా నియమించడం అభినందనీయ విషయం. వీరు భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొమరయ్య, రాఘవి, ఎస్.కే. గౌస్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.



## అంతులేని అనురాగం- మా నాన్న

పెద్దవంగర,15 జూన్ (క్రాంతి న్యూస్ ): మా నాన్న చిల్లరంత పొగుచేసి వాటిని మాతో లెక్కించి మా మేధాస్సు పరిశీలించిన మొట్టమొదటి పరిశోధకుడు మా నాన్న

ప్రతి సమత్సరం వచ్చే పెండ్లి పత్రికలు అన్ని జత చేర్చి ఉదయం 4 గంటలకి లేపి చదివించి మా పదలలో తపోప్పులను ఆరతీసే ఒక అనుభవ గ్యాని మా నాన్న

తిరుగుతున్న నట్టింట్లో రూపాయి పడేసి మేము చూసి తీసుకుంటామ తిరిగి ఇస్తామ అని మా వెక్తిత్వాన్ని పసిగట్టి నిలబెట్టాలనే రహస్యకుడు మా నాన్న కనిపించనివి అన్ని తన భుజాలపైన ఎత్తుకొని చూపించిన సంరక్షకుడు మా నాన్న

కొత్తబట్టలు వేసుకుని ఎలా ఉన్నాయి నాన్న అంటే బాగున్నాయి అంటే ఎక్కడ దిష్టి తగులుతుందో అని కాసురుకునే గొప్ప స్నేహితుడు

మా నాన్న

బడి కి పోను అని మారం చేస్తే మా తమ్ముళ్ల ని పొలం చుట్టూ తిపించి బడికే పోత అనిపించే ల చదువు విలువ తెలిపిన మాకుటుంబ సేవకుడు నాన్న

సూర్యునిలా పైకి వేడిగా కోపంగా కనిపించే మాన్నాన్న లోపల వెన్నెల కన్నా చల్లని మనసున్న చంద్రుడు మా నాన్న



తన పిల్లలని ఉన్నత స్థాయి లో చూడాలని రూపాయిలకంటే చదువునే నమ్మరూ మా అమ్మ నాన్న కూతురికి తండ్రి అంటే మక్కువ కొడుకుకి తల్లి అంటే మక్కువ మా ఇంట్లో నాకు మా నాన్న హీరో మా అమ్మ నాన్న కల కోసం నేను నిజం చేసే ప్రయాణం ఎన్ని సార్లు పడిపోయిన తిరిగి ప్రయత్నం చేస్తూనే ఉంటాను నాన్న

నాన్నకు ప్రేమతో..

ఆకుతోట జ్యోతి, రచయిత్రి

చిన్నవంగర.

## హైదరాబాద్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియం నుంచి వివిధ జిల్లాల రైతులతో ముఖాముఖి మాట్లాడనున్నారు



మెదక్ ,15 జూన్ (క్రాంతి న్యూస్ ): మధ్యాహ్నం 03 గంటలకు జరగనున్న ఈ ముఖాముఖి కార్యక్రమం.. రాష్ట్రవ్యాప్తంగా గల రైతు వేదికల్లో ప్రత్యక్ష ప్రసారమవుతుంది. ఈ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా లో అన్ని ఏర్పాట్లు చేసినట్లు లికలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం క్షేత్రస్థాయిలో హవేలి ఘనపూర్ మండలం రైతు వేదికలో ఏర్పాట్లను పరిశీలించారు. రైతు నేస్తం కార్యక్రమానికి పటిష్ట ఏర్పాటు చేసినట్లు తెలిపారు జిల్లాలో 36 రైతు వేదికలలో కొత్తగా ప్రారంభంఅవ్వనున్న దృశ్య శ్రవణ మాధ్యమాలతో పాటుగా.. ఇంతకముందే ప్రారంభమైనటువంటి దృశ్య శ్రవణ మాధ్యమాలు గల21 రైతు వేదికలతో కలిపి మొత్తంగా 57 రైతు వేదికల నందు సీఎం రైతులతో ముచ్చటించనున్నారు. అని వివరించారు.

## ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ టి డబ్ల్యూజేఏ లీగల్ సెల్ అడ్వైజర్ గా నేనావత్ శారద



ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ టీడబ్ల్యూజేఏ లీగల్ సెల్ అడ్వైజర్ గా నేనావత్ శారదను నియమించినట్లు. రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వెంకట్ నాయక్ తెలిపారు., ఉద్యమానికి లీగల్ సమస్యలపై సూచనలతో పాటు, సంఘానికి లీగల్ అడ్వైజర్ గా ఉంటారని, రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ నాయక్ తెలిపారు ఈ సందర్భంగా వారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.

## అల్వాల గ్రామ నూతన ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా వెంకట్ రాములు

### జూలై 7న గ్రామల్లో ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవెయ్యాలి



వనపర్తి ,15 జూన్ (క్రాంతి న్యూస్ ): పెద్దమందడి మండలం అల్వాల నూతన గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా వెంకట్ రాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఇట్టి ఎన్నిక జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కోమ్ము చెన్నకేశవ్ మాదిగ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కొమ్ము చెన్నకేశవులు మాట్లాడుతూ.. జులై 7 వ తేదీన, ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి గ్రామంలో, పెద్ద ఎత్తున జెండావిష్కరణలు చేసి వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ పిలుపునిచ్చారు.అల్వాల గ్రామంలో ఎమ్మార్పీఎస్ మాదిగల చైతన్య సమావేశం జర్నలిస్ట్ ఎస్.మన్నెం అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ పాల్గొని మాట్లాడుతూ...ఎస్సీ వర్గీకరణ కోసం సుదీర్ఘ కాలంగా కొనసాగిన ఉద్యమం అంతిమంగా విజయం సాధించిందని అన్నారు. మంద కృష్ణ మాదిగ గారి పోరాటం వల్ల ఎస్సీ రిజర్వేషన్లలో 9% వాటా మాదిగలకు లభించిందని అన్నారు. ఈ కార్యక్రమం లో వెంకట్ రాములు, ఎస్.మన్నెం, సింగిరెడ్డి గట్టన్న,సింగిరెడ్డి పెంటన్న, వెంకటన్న, బుచ్చన్న, కృష్ణయ్య, లక్ష్మయ్య, రామచంద్రయ్య, ఉమేష్, మనేందర్, సురేష్, మైబు,రాజు, బాలస్వామి, నాగరాజు, ఆంజనేయులు, నరసింహ, గోకరయ్య,మేస్త్రి కొండన్న, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న వెల్ఫేర్ ఆఫీసర్ కి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంగం ఘన సన్మానం



ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ అసోసియేషన్ 140/2018 ఆర్.జి త్రీ ఏరియా ఓ సి వన్ వెల్ఫేర్ ఆఫీసర్ పి సాయి కృష్ణ గారికి ఓ సి పి వన్ నుండి ఓసిపి త్రీ కి ట్రాన్స్ఫర్ అయిన సందర్భంగా ఎస్సీ ఎస్టీ నాయకులు అర్జీ త్రి ఉపాధ్యక్షుడు బత్తుల శంకర్ బ్రాంచ్ సెక్రటరీ ఐరేని ఉదయ్ కుమార్ ఏ ఎల్ పి ఫిట్ సెక్రటరీ మహంకాళి శంకర్ దయాల్ శర్మ అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ గుగ్లూత్ సుమన్ భాస్కరరాజు సోషల్ మీడియా ఆర్గనైజేషన్ సెక్రటరీ కాంపెల్లి రాజేష్ కుమార్ మరియు ఇతర నాయకులు సన్మానించడం జరిగినది

## ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ ను ఘనంగా సన్మానించిన ఎమ్ ఎన్ రెడ్డి కాలనీ వాసులు



జీడిమెట్ల డివిజన్ ఎం.ఎన్.రెడ్డి నగర్ కాశీ విశ్వేశ్వర ఆలయ కమ్యూనిటీ హాల్ లో కుత్బుల్లాపూర్ నుండి వరుసగా మూడవసారి హ్యాట్రిక్ విజయం సాధించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గౌడ్ ను ఎంఎన్ రెడ్డి కాలనీవాసులు గజమాలతో ఘనంగా సన్మానించారు అలాగే కాశీ విశ్వేశ్వర ఆలయ స్లాబ్ కు ఆర్థిక సహాయం అందజేసిన కాలనీవాసులను ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించారు ఎమ్మెల్యే కెపి వివేకానంద్ మాట్లాడుతూ....గత రెండు పర్యాయాలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, చేపట్టిన సంక్షేమాన్ని చూసి నిండు మనసుతో నన్ను ఆశీర్వదించి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానన్నారు. కాలనీలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం పునః నిర్మాణ పనులకు ముందుకు వచ్చి తమ తోడుపాటును అందించిన దాతలను అభినందిస్తూ శాలువాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఎం. ఎన్. రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు టెంపుల్ కమిటీ చైర్మన్ ఎస్. గోవర్ధన్ రెడ్డి, కాలనీ ప్రధాన కార్యదర్శి శంకర్, కోశాధికారి భరత్, దేవాలయ ప్రధాన కార్యదర్శి శివరాం రెడ్డి, కోశాధికారి రాము, కాలనీవాసులు లక్ష్మీ మోహన్, మోహన్ రావు, సంజీవరావు, చంద్రారెడ్డి, హరికృష్ణ, కిరణ్ కుమార్, బాల శ్రీనివాసమూర్తి, చంద్రశేఖర్, నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, కాలే నాగేష్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, సంపత్ గౌడ్, బాల మల్లేష్, ఆటో బలరాం, విజయ్ హరీష్, మహిళా నాయకురాలు ఇంద్రా రెడ్డి, శ్రీదేవి రెడ్డి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కువ మంది రోగాలకు ఈ ఒక్క విటమిన్ లోపమే కారణం



హెల్త్ న్యూస్,15 జూన్ క్రాంతి న్యూస్ ): శరీరానికి అత్యంత కీలకమైన పోషకాల్లో విటమిన్ డి ఒకటి. ఎముకల అభివృద్ధి, నిర్వహణతో పాటు నాడీ వ్యవస్థ, కండరాల వ్యవస్థ, రోగనిరోధక వ్యవస్థ సక్రమంగా పనిచేయటానికి ఇది ఎంతగానో సహాయపడుతుంది. సాధారణంగా సూర్యరశ్మి ద్వారా శరీరంలో విటమిన్ డి ఉత్పత్తి అవుతుంది. అయితే, చాలామందిలో విటమిన్ డి లోపం కనిపిస్తుంది. ఈ విటమిన్ లోపించినప్పుడు శరీరంలోని అనేక ముఖ్యమైన పనులపై ప్రభావం పడుతుంది. విటమిన్ డి లోపిస్తే మీ శరీరంలో ఎలాంటి మార్పులు వస్తాయో ఇప్పుడు చూద్దాం.

### ఎముకలు బలహీనపడతాయి

శరీరంలో కాల్షియం శోషణకు విటమిన్ డి చాలా ముఖ్యం. ఇది లేకపోతే, ఎముకలు బలహీనపడతాయి. సులువుగా విరుగుతాయి. పిల్లలలో ఈ ముఖ్యమైన విటమిన్ లోపం రికెట్స్‌కు దారి తీస్తుంది. పెద్దలలో ఇది ఆస్టియోమలేషియా లేదా ఆస్టియోపోరోసిస్‌కు కారణమవుతుంది.

### కండరాల బలహీనత, నొప్పి

విటమిన్ డి లోపం కండరాల నొప్పి, తిమ్మిర్లు, బలహీనతకు దారితీస్తుంది. కండరాల పనితీరు, బలానికి విటమిన్ డి ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. విటమిన్ డి లోపం ఉన్నప్పుడు, మెట్లు ఎక్కడం, కుర్చీ నుంచి లేవడం వంటి రోజువారీ పనులు కూడా కష్టం అవుతాయి.

### అలసట, తక్కువ శక్తి

తగినంత నిద్ర తర్వాత కూడా విటమిన్ డి స్థాయిలు తక్కువగా ఉన్నవారు తరచుగా అలసటగా, నీరసంగా ఉన్నట్లు అనిపిస్తుంది. విటమిన్ డి శక్తి జీవక్రియ, మైటోకాండ్రియల్ పనితీరును ప్రభావితం చేస్తుంది. ఇది కణాలలో శక్తి ఉత్పత్తికి సహాయపడుతుంది.

### సంక్రమణ ప్రమాదం పెరుగుతుంది

రోగనిరోధక వ్యవస్థ పనితీరుకు విటమిన్ డి చాలా కీలకమైనది. దీని స్థాయిలు తక్కువగా ఉంటే మీ రోగనిరోధక వ్యవస్థ బలహీనపడుతుంది. జలుబు, ఫ్లూ, శ్వాసకోశ అంటువ్యాధులు వంటి ఇన్ఫెక్షన్లకు గురయ్యే అవకాశం పెరుగుతుంది.

### డిప్రెషన్, మానసిక స్థితి మార్పులు

సెరోటోనిన్ వంటి న్యూరోట్రాన్స్‌మిటర్లను ప్రభావితం చేయటం ద్వారా విటమిన్ డి మీ మానసిక స్థితిని నియంత్రించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. విటమిన్ డి లోపం డిప్రెషన్, ఆందోళన, రుతు సంబంధిత భావోద్వేగ రుగ్మత లక్షణాలకు కారణమవుతుంది. ప్రత్యేకించి శీతాకాలంలో ఈ ప్రభావం ఎక్కువ కనిపిస్తుంది.

# రాత్రి పూట భోజనం అనంతరం 10 నిమిషాలు వాకింగ్ చేస్తే ఎన్ని లాభాలో

హెల్త్ న్యూస్,15 జూన్ క్రాంతి న్యూస్ ):ప్రస్తుతం నడుస్తున్నది ఉరుకుల పరుగుల బిజీ యుగం కావడంతో అందరూ ఏ పని చేసినా చాలా వేగంగా జరగాలని కోరుకుంటున్నారు. కానీ ఆహారం, ఆరోగ్యం, వ్యాయామం వంటి విషయాల్లో మాత్రం నెమ్మదిగానే ఉంటున్నారు. ముఖ్యంగా రాత్రి పూట భోజనాన్ని చాలా ఆలస్యంగా తింటున్నారు. ఇది అనేక అనారోగ్య సమస్యలకు కారణం అవుతోంది. ఇక తిన్న వెంటనే నిద్రిస్తున్నారు. ఇది తీవ్రమైన వ్యాధులను కలగజేస్తోంది. అయితే రాత్రి పూట భోజనం చేసిన తరువాత కనీసం 10 నిమిషాల పాటు అయినా తేలికపాటి వాకింగ్ చేయాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. రాత్రి డిన్నర్ అనంతరం ఇలా వాకింగ్ చేయడం వల్ల ఎన్నో లాభాలు కలుగుతాయని వారు అంటున్నారు.



### దయాబెటిస్ అదుపులో..

రాత్రి పూట భోజనం అనంతరం వాకింగ్ చేయడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. దయాబెటిస్ ఉన్నవారు ఇలా రాత్రి పూట భోజనం అనంతరం వాకింగ్ చేస్తే ఎంతో ఫలితం ఉంటుంది. దయాబెటిస్ ను అదుపులో ఉంచుకోవచ్చని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. రాత్రి పూట భోజనం చేసిన తరువాత కనీసం 2 నుంచి 5 నిమిషాలు వాకింగ్ చేయాలని, వీలుంటే 10 నుంచి 15 నిమిషాల వరకు వాకింగ్ చేస్తే ఇంకా మంచిదని వారు చెబుతున్నారు. దీని వల్ల మరుసటి రోజు ఉదయం ఫాస్టింగ్ బ్లడ్ షుగర్ లెవల్స్ గణనీయంగా తగ్గుతాయని వారు తెలియజేస్తున్నారు. కాబట్టి దయాబెటిస్ ఉన్నవారు అది అదుపులో ఉండేందుకు, లేని వారు అది రాకుండా ఉండేందుకు రాత్రి డిన్నర్ అనంతరం వాకింగ్ చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

### జీర్ణ సమస్యలకు..

రాత్రిపూట భోజనం చేశాక తేలికపాటి వాకింగ్ చేయడం వల్ల జీర్ణ క్రియ మెరుగు పడుతుంది. అజీర్తి ఉన్నవారు రోజూ ఇలా చేస్తే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఆహారం సులభంగా జీర్ణమవడమే కాదు, గ్యాస్ మొత్తం పోతుంది. కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. మలబద్దకం, అసిడిటీ తగ్గిపోతాయి. పేగుల్లో మలం కదలిక సరిగ్గా ఉంటుంది. విరేచనం సాఫీగా అవుతుంది. రాత్రి పూట భోజనం అనంతరం వాకింగ్ చేసే వారిలో గుండె ఆరోగ్యం మెరుగు పడినట్లు సైంటిస్టులు చేపట్టిన పరిశోధనల్లో తేలింది. దీని వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. తద్వారా రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

### బరువు తగ్గేందుకు..

అధిక బరువు తగ్గాలని చూస్తున్నవారు రాత్రి భోజనం చేశాక వాకింగ్ చేస్తే ఎంతో మంచి ఫలితం ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. రాత్రి మనం నిద్రపోయినా కూడా శరీరం క్యాలరీలను ఖర్చు చేస్తూనే ఉంటుంది. దీంతో కొవ్వు కరిగి బరువు తగ్గుతారు. బరువు నియంత్రణలో ఉంటుంది., బరువు తగ్గాలనే ప్లాన్‌లో ఉన్నవారు రాత్రి పూట వాకింగ్ చేస్తే ఎంతో మంచి ఫలితం ఉంటుంది. రాత్రి పూట వాకింగ్ వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మనస్సు ప్రశాంతంగా మారుతుంది. డిప్రెషన్ నుంచి బయట పడవచ్చు. నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది. ఇలా రాత్రి పూట వాకింగ్ వల్ల అనేక లాభాలు పొందవచ్చు.

# ఉదయాన్నే గోరువెచ్చని మంచినీటిని తాగితే?



హెల్త్ న్యూస్,15 జూన్ క్రాంతి న్యూస్ ):గోరువెచ్చని మంచినీరు. ఈ నీటిని తాగడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. గోరువెచ్చని నీరు తాగడం వల్ల బరువు అదుపులో ఉంటుంది. ఇది శరీరంలోని కొవ్వును తగ్గిస్తుంది. ఇంకా ఎలాంటి ప్రయోజనాలు వున్నాయో తెలుసుకుందాము.

వేడి నీటిని తాగడం వల్ల టాక్సిన్స్ క్లీన్ అవుతాయి. ఇది శరీరాన్ని డిటాక్సిపై చేసి శరీరాన్ని శుభ్రపరుస్తుంది.కడుపు ఉబ్బరం వంటి సమస్యతో ఇబ్బంది పడుతుంటే, వేడి నీటిని తాగడం వల్ల చాలా ఉపశమనం లభిస్తుంది.ముఖాన్ని కాంతివంతంగా మార్చేందుకు, అందాన్ని పెంపొందించేందుకు వేడినీరు ఎంతో మేలు చేస్తుంది.వేడి నీటిని తాగడం వల్ల ధమనులలో కొలెస్ట్రాల్ నిల్వల సమస్య నుండి విముక్తి లభిస్తుంది.వేడి నీటిని తీసుకోవడం వల్ల మలబద్ధకం సమస్య నుంచి ఉపశమనం లభించి జీర్ణవ్యవస్థ బలపడుతుంది.గోరువెచ్చని నీటిలో కాస్తంత నిమ్మరసం కలుపుకుని తాగితే విటమిన్ సి శరీరానికి అందుతుంది. శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది.ఒత్తిడి స్థాయిలను తగ్గించి శరీరం వ్యవస్థలకు సహాయపడుతుంది.

# జామ ఆకుల టీ తాగితే?



హెల్త్ న్యూస్,15 జూన్ (క్రాంతి న్యూస్ ): జామ మధుమేహ వ్యాధిగ్రస్తులకు మేలు చేస్తుంది. జామ చెట్టు ఆకులు దగ్గు నుండి ఉపశమనం కలిగిస్తాయి. జామ ఆకులు జలుబు, దగ్గు, శ్లేష్మం నుండి ఉపశమనం కలిగిస్తాయి. దగ్గు నుండి ఉపశమనం కోసం జామ ఆకులతో చేసిన డికాషన్ తీసుకోవాలి.జామ ఆకులను నీళ్లలో వేసి మరిగించి అల్లం, ఎండుమిర్చి, లవంగాలు, యాలకులు, వెల్లుల్లి, బెల్లం వేసి కషాయం చేయాలి.జామ ఆకుల టీ తీసుకోవడం వల్ల శ్వాసకోశ, ఊపిరితిత్తులు, గొంతులోని బ్యాక్టీరియాను నాశనం చేస్తుంది. బెల్లం, గోరువెచ్చని నీటితో జామ ఆకుల పొడిని తీసుకోండి.జామ ఆకు టీలో బెల్లం కలిపి తాగితే జలుబుకి ఉపశమనం కలుగుతుంది.జామ ఆకుల పొడిని గోరువెచ్చని నీటిలో నిమ్మరసం, తేనె కలిపి కూడా తీసుకోవచ్చు.

KR TV క్రాంతి
సోమవారం 16 జూన్ 2025

# క్రీడలు

epaper.krtvnews.com

## “ఆ జట్టులో అంతా స్వార్థపరులు, విషనాగులే” - మిస్టర్ 360



స్పోర్ట్స్ న్యూస్,15 జూన్ (క్రాంతి న్యూస్ ) : ఐపీఎల్ అంటేనే మిస్టర్ 360, ఏబీ డివిలియర్స్ పేరు ముందుగా గుర్తొస్తుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున విధ్వంసకర బ్యాటింగ్‌తో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న ఏబీడీ, తన ఐపీఎల్ కెరీర్ ఆరంభంలో ఢిల్లీ డేర్‌డెవిల్స్ (ప్రస్తుతం ఢిల్లీ క్యాపిటల్స్) జట్టులో సభ్యుడిగా ఉన్నాడని చాలామందికి తెలియదు. 2008 నుంచి 2010 వరకు ఢిల్లీ తరపున ఆడిన ఏబీడీ, ఇటీవల తన ఆ జట్టు అనుభవాలపై చేసిన వ్యాఖ్యలు క్రికెట్ ప్రపంచంలో సంచలనం సృష్టించాయి.

### గందరగోళంగా ఢిల్లీ జట్టు “: ఏబీడీ

తాజాగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఏబీ డివిలియర్స్ మాట్లాడుతూ, ఢిల్లీ డేర్‌డెవిల్స్ జట్టులో తాను ఆడిన సమయంలో “విషపూరితమైన వ్యక్తులు” ఉన్నారని వ్యాఖ్యానించారు. వారి పేర్లు చెప్పడానికి నిరాకరించినప్పటికీ, ఆ సమయంలో జట్టు వాతావరణం చాలా గందరగోళంగా ఉందని పేర్కొన్నాడు.

“నేను పేర్లు చెప్పడానికి ఇష్టపడను. కానీ, ఢిల్లీ డేర్‌డెవిల్స్ జట్టు అస్తవ్యస్తంగా ఉండేది. నిజంగానే. ఆ జట్టులో చాలా మంది విషపూరితమైన వ్యక్తులు ఉన్నారు” అని ఏబీడీ వెల్లడించారు. “చాలా మంది గొప్ప ఆటగాళ్లు కూడా ఉన్నారు. అందుకే ఇది నాకు తీపి, చేదు జ్ఞాపకంగా మిగిలిపోయింది. గ్లెన్ మెక్‌గ్రాత్, డేనియల్ వెట్టోరి వంటి దిగ్గజాలతో గడిపిన సమయం నా కెరీర్‌లో, జీవితంలో మర్చిపోలేని జ్ఞాపకాలుగా మిగిలిపోయాయి” అని పేర్కొన్నాడు.

### అంచనాలకు తగ్గ మద్దతు లభించలేదా?

ఏబీ డివిలియర్స్ తన ఢిల్లీ డేర్‌డెవిల్స్ కెరీర్‌ను అంతగా గుర్తుపెట్టుకోకపోవడానికి కొన్ని కారణాలున్నాయి. 2009లో ఐపీఎల్ దక్షిణాఫ్రికాలో జరిగినప్పుడు, ఏబీడీ అద్భుతంగా రాణించి ఒక సెంచరీ కూడా సాధించాడు. ఆ సీజన్‌లో తాను జట్టుకు ముఖ్యమైన ఆటగాడిగా మారుతానని భావించినా, ఆ తర్వాత తనకు సరైన మద్దతు లభించలేదని ఏబీడీ ఆవేదన వ్యక్తం చేశాడు. 2011 మెగా ఆక్షన్‌కు ముందు జట్టు యాజమాన్యం తనను రిటైన్ చేసుకుంటామని చెప్పి, చివరకు వేలంలోకి వదిలేసిందని, ఇది తనకు ఆశ్చర్యం కలిగించిందని కూడా ఏబీడీ వివరించారు.

### ఆర్సీబీకి రాక ఒక వరం..

ఢిల్లీ డేర్‌డెవిల్స్ తీసుకున్న ఈ నిర్ణయం ఏబీ డివిలియర్స్ కెరీర్‌కు ఒక వరంగా మారింది. 2011లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అతడిని దక్కించుకుంది. ఆ తర్వాత ఐపీఎల్‌లో ఒక లెజెండ్‌గా, అభిమానుల ఆరాధ్య క్రికెటర్‌గా ఏబీడీ ఎదిగాడు. విరాట్ కోహ్లీతో కలిసి అద్భుతమైన భాగస్వామ్యాలు నెలకొల్పి, ఆర్సీబీకి ఎన్నో చిరస్మరణీయ విజయాలను అందించాడు.

ఏబీ డివిలియర్స్ చేసిన ఈ వ్యాఖ్యలు ఐపీఎల్ జట్ల అంతర్గత వాతావరణం, ఆటగాళ్లపై దాని ప్రభావం గురించి చర్చకు దారితీశాయి. ఒక గొప్ప ఆటగాడు కూడా సరైన వాతావరణం లేకపోతే తన పూర్తి సామర్థ్యాన్ని ప్రదర్శించలేడనడానికి ఏబీడీ అనుభవమే ఒక నిదర్శనం.

## సెలక్టర్లకు స్వీట్ వార్నింగ్.. ఇంగ్లండ్ గడ్డపై సర్ఫరాజ్ సూపర్ సెంచరీ

స్పోర్ట్స్ న్యూస్,15 జూన్ (క్రాంతి న్యూస్ ): భారత్-ఇంగ్లండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్టు



సిరీస్‌కు మరో నాలుగు రోజుల్లో తెరలేవనుంది. ఇప్పటికే ఇంగ్లండ్‌పై గడ్డపై అడుగు పెట్టిన భారత జట్టు తమ అస్త్రశాస్త్రాలను సిద్ధం చేసుకుంటుంది. ఈ సిరీస్‌లో భాగంగా తొలి టెస్టు లీడ్స్ వేదికగా జూన్ 20 నుంచి 24 వరకు జరగనుంది.

కాగా ఈ సిరీస్ సన్నహాకాల్లో భాగంగా బెకింగ్‌హమ్ వేదికగా భారత సీనియర్ జట్టు భారత-ఎ టీమ్‌తో ఇంట్రా స్క్వాడ్ మ్యాచ్‌లో తలపడతుతోంది. అయితే ఈ మ్యాచ్‌లో భారత-ఎకు ప్రాతినిథ్యం వహిస్తున్న మిడిలార్డర్ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ సెంచరీతో మెరిశాడు.

బీసీసీఐ వర్గాల సమాచారం.. ప్రకారం రెండో రోజు ఆటలో సర్ఫరాజ్ టీ20 తరహాలో తన సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. 76 బంతుల్లో 15 ఫోర్లు, రెండు సిక్సర్లతో 101 పరుగులు చేశాడు. తర్వాత ఇతరులకు బ్యాటింగ్ ప్రాక్టీస్ ఇవ్వాలనే ఉద్దేశంతో రిటైర్ అయ్యాడు. కాగా ఇంగ్లండ్ సిరీస్‌కు ఎంపిక చేసిన భారత జట్టులో సర్ఫరాజ్ ఖాన్‌కు చోటు దక్కలేదు. అతడు స్థానంలో కరుణ్ నాయర్‌కు అవకాశమిచ్చారు.

కానీ సర్ఫరాజ్ ఇప్పుడు తన అద్భుత ప్రదర్శనతో సెలక్టర్లకు గట్టి సమాధానమిచ్చాడు. బీసీసీఐ ఛీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్, నేషనల్ క్రికెట్ అకాడమీ హెడ్ వీవీయస్ లక్ష్మణ్ ముందే సర్ఫరాజ్ ఈ సెంచరీ సాధించినట్లు తెలుస్తోంది. అంతకుముందు ఇంగ్లండ్ లయన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా ఈ ముంబైకర్ 92 పరుగులు చేశాడు.

ఈ క్రమంలో సర్ఫరాజ్‌ను భారత జట్టుతో పాటు ఇంగ్లండ్‌లోనే ఉంచే అవకాశముంది. ఇక ఈ ఇంట్రా స్క్వాడ్ మ్యాచ్‌లో భారత సీనియర్ జట్టు 459 పరుగులు చేసింది. భారత బ్యాటర్లలో కొత్త కెప్టెన్ శుబ్‌మన్ గిల్, కేఎల్ రాహల్ హాఫ్ సెంచరీలతో మెరిశారు. రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఇండియా- ఎ జట్టు 6 వికెట్ల నష్టానికి 299 పరుగులు చేసింది. ఇషాన్ కిషన్ 45 పరుగులు చేయగా.. వాషింగ్టన్ సుందర్ 35, శార్దుల్ ఠాకూర్ 19 పరుగులు చేశారు.

### బుమ్రా ఫెయిల్..

అయితే ఈ మ్యాచ్‌లో టీమిండియా పేస్ గుర్రం జస్ప్రీత్ బుమ్రా నిరాశపరిచాడు. ఏడు ఓవర్లు వేసిన బుమ్రా.. ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. 36 పరుగులు సమర్పించుకున్నాడు. అర్షదీప్ సింగ్ కూడా 12 ఓవర్లు వేసి ఒక్క వికెట్ తీయకుండానే 52 పరుగులు సమర్పించుకున్నాడు. మహ్మద్ సిరాజ్, ప్రసిద్ద్ కృష్ణ తలా రెండు వికెట్లు పడగొట్టి పర్వాలేదన్పించారు.

### ఇంగ్లండ్‌తో టెస్టులకు భారత జట్టు

శుబ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషభ్ పంత్ (వైస్ కెప్టెన్), యశస్వి జైశ్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీశ్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేడా, ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుదంర్, శార్దుల్ ఠాకూర్, జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాశ్ దీప్, అర్షదీప్ సింగ్, కుల్‌దీప్ యాదవ్

## చరిత్ర సృష్టించిన బావుమా.. 148 ఏళ్ల టెస్ట్ క్రికెట్ హిస్టరీలోనే

స్పోర్ట్స్ న్యూస్,15 జూన్ (క్రాంతి న్యూస్ ) : టెంబా బావుమా.. ప్రస్తుతం ఈ పేరు వరల్డ్ క్రికెట్‌లో మారుమ్రోగిపోతుంది. షాన్ పొలాక్, మార్క్ బౌచర్, గ్రేమ్ స్మిత్, హషీమ్ అమ్లా, జాక్వస్ కల్లిస్ వంటి దిగ్గజ కెప్టెన్‌లకు సాధ్యం కానిది.. 35 ఏళ్ల బావుమా సాధించాడు. గత 27 ఏళ్ల అందని ద్రాక్షగా ఊరిస్తున్న ఐసీసీ ట్రోఫీని బావుమా తన దేశానికి తీసుకొచ్చాడు.

లార్డ్స్ వేదికగా జరిగిన వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్లో ఆసీస్‌ను బావుమా సారథ్యంలోని ప్రోటీస్ 5 వికెట్ల తేడాతో ఓడించింది. దీంతో సఫారీలు రెండో ఐసీసీ టైటిల్‌ను తమ ఖాతాలో వేసుకున్నారు. ఈ మ్యాచ్‌లో బావుమా కెప్టెన్‌గా, ఆటగాడిగా అసాధరణ ప్రదర్శన కనబరిచాడు.

తొలి ఇన్నింగ్స్‌లో 36 పరుగులతో కీలక నాక్ ఆడిన టెంబా.. రెండో ఇన్నింగ్స్‌లో వీరోచిత పోరాటం చేశాడు. ఓ వైపు తొడ కండరాల గాయంతో బాధపడుతూనే.. జట్టును ముందుండి నడిపించాడు. 134 బంతుల్లో 66 పరుగులు చేసి జట్టు విజయంలో తన వంతు పాత్ర పోషించాడు.

### చరిత్ర సృష్టించిన బావుమా..

తన కెప్టెన్సీతో సౌతాఫ్రికా సుదీర్ఘ నిరీక్షణకు తెరదించిన బావుమా.. ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. 148 ఏళ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలో కెప్టెన్‌గా తొలి 10 మ్యాచ్‌లలో ఓటమి లేకుండా తొమ్మిది విజయాలు



సాధించిన ఏకైక ప్లేయర్‌గా బావుమా నిలిచాడు.

బావుమా ఇప్పటివరకు పది మ్యాచ్‌లలో ప్రోటీస్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. అందులో సౌతాఫ్రికా తొమ్మిది మ్యాచ్‌లలో విజయం సాధించింది. మరొకటి డ్రాగా ముగిసింది. ఇప్పటివరకు ఎవరూ ఈ ఫీట్ సాధించలేకపోయారు. ఇంగ్లండ్‌కు చెందిన పెర్సీ చాప్‌మన్ కెప్టెన్‌గా తొలి 10 మ్యాచ్‌లలో తొమ్మిది విజయాలు సాధించాడు. కానీ అందులో ఓ మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఓడిపోయింది.

బావుమా కెప్టెన్సీలో మాత్రం దక్షిణాఫ్రికా తొలి 10 మ్యాచ్‌లలో ఒక్కటి కూడా ఓడిపోలేదు. చాప్‌మన్ 1926-31 మధ్య ఈ ఘనతను సాధించాడు. ఆసీస్ దిగ్గజం వార్విక్ ఆర్మ్ స్ట్రాంగ్ (1920-21) కూడా కెప్టెన్‌గా తొలి పది మ్యాచ్‌లలో ఓటమిని చవిచూడలేదు. కానీ అందులో 8 మ్యాచ్‌ల్లో విజయం సాధించగా, మరో రెండు మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి.

# ముంబై లోకల్ ట్రైన్‌లో నటి మాళవికాకు చేదు అనుభవం.. స్పందించిన ముంబై పోలీసులు

తంగలాన్, మాస్టర్ వంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకుంది నటి మాళవిక మోహనన్. అయితే ఈ నటి తనకు ముంబై లోకల్ ట్రైన్‌లో ఎదురైన ఒక చేదు అనుభవం గురించి తాజాగా పంచుకోగా.. దీనిపై స్పందించారు ముంబై పోలీసులు.

మాళవికా మోహనన్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తన కాలేజ్ డేస్‌లో రాత్రి 9:30 గంటల ప్రాంతంలో ముంబై లోకల్ ట్రైన్‌లో తన స్నేహితురాళ్లతో కలిసి ప్రయాణిస్తుండగా ఈ సంఘటన జరిగిందని వివరించారు. మేము కూర్చున్న ఫస్ట్ క్లాస్ కంపార్ట్‌మెంట్ దాదాపు ఖాళీగా ఉందని, అప్పుడు ఒక వ్యక్తి కిటికీ గ్రిల్‌కు దగ్గరగా వచ్చి, ఏక్ చుమ్మా దేగి క్యా? (ఒక ముద్దు ఇస్తావా?) అని అసభ్యంగా అడిగాడని మళావిక తెలిపారు. ఆ సమయంలో తాము ముగ్గురం పూర్తిగా నిస్సహాయంగా ఉండిపోయామని, ఏం చేయాలో తెలియక భయంతో వణికిపోయామని ఆమె పేర్కొన్నారు. సుమారు 10 నిమిషాల తర్వాత తదుపరి స్టేషన్ రావడంతో ప్రయాణికులు కంపార్ట్‌మెంట్‌లోకి రావడంతో తాము ఊపిరి పీల్చుకున్నామని చెప్పారు.

అయితే ఈ సంఘటనపై ముంబై పోలీసులు తమ అధికారిక సోషల్ మీడియా అకౌంట్ ద్వారా స్పందించారు. డియర్ మాళవిక గారు.. “మీరు మీ అనుభవాన్ని పంచుకోవడం, నగరంలో మహిళల భద్రతపై ఆందోళన వ్యక్తం చేయడం మేము చూశాం. ఇలాంటి అనుభవాలు షాకింగ్‌గా ఉండటమే కాకుండా దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపిస్తాయని మేము అర్థం చేసుకోగలం. కాబట్టి, పగలు లేదా రాత్రి ఏ సమయంలోనైనా, నగరంలో ఏ ప్రదేశంలోనైనా మీకు ఏదైనా ఇబ్బంది ఎదురైతే, దయచేసి 112/100 నంబర్‌లకు కాల్ చేయండి. మేము వీలైనంత త్వరగా సహాయం అందిస్తాము. ఫిర్యాదు చేయకపోవడం వల్ల నేరస్థులు మరింత ధైర్యం పొందుతారు అని పోలీసులు తెలిపారు. ముంబై నగరం మహిళలకు ఎప్పుడూ సురక్షితమైనది, దానిని మరింత మెరుగుపరచడానికి మేము ఎటువంటి ప్రయత్నం వదిలిపెట్టము. ఒకసారి ఫిర్యాదు చేస్తే, నేరస్థుడిని చట్ట ప్రకారం తగిన విధంగా శిక్షిస్తామంటూ ముంబై పోలీసు విభాగం తెలిపింది.



# ప్రభాస్ ‘ది రాజాసాబ్’ టీజర్.. టైమ్ ఫిక్స్ చేసిన టీమ్

ప్రభాస్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న తరుణం రాబోతోంది. ఆయన కథానాయకుడిగా మారుతీ దర్శకత్వంలో రూపొందుతున్న రొమాంటిక్ కామెడీ హారర్ ఫిల్మ్ ‘ది రాజా సాబ్’ ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న మూవీ అప్‌డేట్ గురించి అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

ఈ క్రమంలో చిత్ర నిర్మాణ సంస్థ టీజర్ అప్‌డేట్‌ను ఇప్పటికే వెల్లడించిన సంగతి తెలిసిందే. జూన్ 16న టీజర్‌ను విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఇప్పుడు సమయాన్ని కూడా ప్రకటించింది. జూన్ 16, ఉదయం 10.52గంటలకు టీజర్‌ను విడుదల చేయనున్నట్లు పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ తెలిపింది. ప్రభాస్ సరికొత్త అవతార్‌లో కనిపించనున్న ఈ చిత్రం డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

ప్రభాస్ మొదటిసారి హారర్ నేపథ్యంలో ఉన్న కథలో నటిస్తుండటంతో అందరి దృష్టి ‘ది రాజాసాబ్’ పైనే ఉంది. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధికుమార్, సంజయ్‌దత్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన వీడియోలు, పోస్టర్‌లు సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాయి.





# బయోపిక్‌లో శ్రద్ధ?

‘స్త్రీ’ సినిమాలతో సినీప్రియుల దృష్టిని ఆకర్షించింది బాలీవుడ్ కథానాయిక శ్రద్ధా కపూర్. ఈ హారర్ చిత్రాల్లో ప్రేక్షకుల్ని పరుగులు పెట్టించిన ఈ భామకు ప్రస్తుతం అవకాశాలు వరుస కడుతున్నాయి. ఇందులో భాగంగానే ‘ఛావా’ ఫేమ్ లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో శ్రద్ధ నటిస్తున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్టు గురించి మరో ఆసక్తికర విషయం నెట్టింట్లో సందడి చేస్తోంది. జానపద ప్రపంచంలో తనదైన ముద్రవేసిన మహారాష్ట్ర గాయని, నృత్యకారిణి విఠాబాయి నారాయణ్ గావ్‌కర్ జీవితం ఆధారంగా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నట్లు సమాచారం. “ఈ బయోపిక్ కేవలం ఒక నర్తకి గురించి మాత్రమే కాదు.. ఈ పురుషాధిక్య ప్రపంచంలో సరిహద్దులను చెరిపేసి రాబోయే తరాలకు జానపద కళల గురించి తెలియజేసిన ఒక గొప్ప మహిళ గురించి” అని శ్రద్ధ సన్నిహిత వర్గాలు తెలిపాయి.



# ఆ హిట్ మూవీ సీక్వెల్ చేయట్లేదు..

మలయాళీ నటుడు ఉన్ని ముకుందన్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం ‘మార్కో’ .ఈ సినిమా సీక్వెల్‌ను ఉద్దేశించి ఉన్ని ముకుందన్ తాజాగా కీలక ప్రకటన చేశారు. ‘మార్కో 2’ ఎప్పుడు ఉంటుందంటూ ఓ నెటిజన్ ఇన్‌స్టా వేదికగా కామెంట్ చేయగా ఆయన స్పందించారు. సీక్వెల్ చేయడం లేదన్నారు. కొన్ని కారణాల రీత్యా ఆ ప్రాజెక్ట్‌ను ఆపేసినట్లు పేర్కొన్నారు. “క్షమించండి. ‘మార్కో’ చిత్రానికి కొనసాగింపుగా పలు ప్రాజెక్ట్‌లు చేయాలనే ఆలోచనను విరమించుకున్నా. ఆ ప్రాజెక్ట్‌పై ఎంతో వ్యతిరేకత వచ్చిన కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నా. ‘మార్కో’ కంటే భారీ, ఉత్తమ చిత్రాలను మీకు అందించడం కోసం నేను శ్రమిస్తుంటా” అని ఆయన పేర్కొన్నారు.

యాక్షన్ థ్రిల్లర్ మూవీగా ‘మార్కో’ తెరకెక్కింది. హనీఫ్ దర్శకుడు. ప్రతీకారం ప్రధానంగా.. హింసకి పరాకాష్ట అనిపించే సన్నివేశాలతో సాగే కథ ఇది. డబ్బున్న ఓ పెద్ద కుటుంబం, వ్యాపార సామ్రాజ్యం, శత్రువులు, వీళ్ల మధ్యలో ఓ పెంపుడు వారసుడు అనేది ఈ సినిమా నేపథ్యం. గతేడాది డిసెంబర్ నెలలో విడుదలైన ఈ చిత్రం మలయాళంలో విజయాన్ని అందుకుంది. సుమారు రూ.100 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టింది. తెలుగులోనూ ఈ చిత్రాన్ని విడుదల చేయగా ఇక్కడి వారిని ఆకట్టుకుంది. ఉన్ని ముకుందన్ నటనను సినీ ప్రియులు మెచ్చుకున్నారు.

అయితే, దీనిలో హింస తీవ్ర స్థాయిలో ఉందనే విమర్శలు ఎక్కువగా వచ్చిన విషయం తెలిసిందే.

వాటిని ఉద్దేశించి ఉన్ని ముకుందన్ గతంలో స్పందించారు. “మేము అనుకున్న దానిలో కేవలం 30 శాతాన్ని మాత్రమే స్క్రీన్‌పైకి తీసుకురాగలిగాం. హింసను ప్రోత్సహించాలనుకోవడం లేదు. అనుకున్న కథను ప్రేక్షకులకు అర్థమయ్యే రీతిలో తీర్చిదిద్దాం. మానవ పరిణామంలోనే హింస ఎల్లప్పుడూ భాగమే. నేటి రోజుల్లో ప్రపంచ సినిమాలో హింస, యాక్షన్ భాగమైంది. ప్రేక్షకులు కూడా ఎంతో పరిణతి చెందారు. యాక్షన్ తరహా చిత్రాలను వీక్షించేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు” అని ఆయన అన్నారు.

Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com